RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 సంచిక 23 ఎడిటర్: జేరిపోతుల సంపత్, కరీంనగర్ మంగళవారం 28-04-2026 పేజీలు: 8, వెల : 2.00

తెలంగాణ వాణి

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292



2వ పేజీలో...

తెలంగాణలో భగ్గుమంటున్న..

## భానుడు

### వడదెబ్బకు ముగ్గురు మృతి

- తెలంగాణను దహిస్తున్న ఎండలు
- ఆదిలాబాద్‌లో రికార్డు స్థాయిలో 45.3 డిగ్రీల ఉష్ణోగ్రత
- వడదెబ్బకు గురై రాష్ట్రంలో ముగ్గురు రైతుల మృతి
- మరో రెండు రోజులు పెరగనున్న ఎండలు.. ఆ తర్వాత వర్షాలు
- అప్రమత్తంగా ఉండాలంటూ వాతావరణ శాఖ హెచ్చరిక

హైదరాబాద్:తెలంగాణలో భానుడు భగ్గుమంటున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండిపోతుండటంతో ప్రజలు తీవ్ర ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. అడవుల జిల్లాగా పేరుగాంచిన ఆదిలాబాద్ ఇప్పుడు నిప్పుల కొలిమిని తలపిస్తోంది. ఆదివారం ఇక్కడ రికార్డు స్థాయిలో ఏకంగా 45.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.





ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్

## ప్రమాణం

ప్రమాణం చేయించిన మండలి చైర్మన్ గుత్తా

హాజరైన సీఎం రేవంత్ తదితరులు



2వ పేజీలో...

తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రత, ఆర్థిక సాధికారతే లక్ష్యంగా

## ప్రభుత్వం అడుగులు

మహిళల పేరిటే రిజిస్ట్రేషన్లు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన

త్యాగాల పునాదులపై..

## ఏర్పడ్డదే బీఆర్ఎస్

- 14 ఏళ్ల పోరాటంలో తెలంగాణను ఐక్యం చేసిన జెండా
- ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, : దశాబ్దాలుగా అన్యాయనికి గురై నెత్తురు మండిన జాతి ఎత్తిన జెండానే గులాబీ జెండా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. త్యాగాల పునాదులపై ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. జై కేసీఆర్, జైతెలంగాణ అంటూ నినాదాలు చేశారు.



2వ పేజీలో...



2వ పేజీలో...

నేను రేపిస్టును కాదు..

## నేను ఎవర్నీ రేప్ చేయలేదు

### అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్

వాషింగ్టన్: నేనేమీ రేపిస్టును కాదు, నేను ఎవర్నీ రేప్ చేయలేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నారు. తాను పెడోఫైల్ కూడా కాదన్నారు. వైట్‌హౌజ్ కరస్పాండెంట్స్ డిన్నర్‌లో ట్రంప్‌ను టార్గెట్ చేస్తూ కోల్ టామస్ అల్లన్ అనే వ్యక్తి కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఆ ఘటన ముగిసిన తర్వాత సీబీఎస్ న్యూస్ ఛానల్‌కుట్రంప్ ఇంటర్వ్యూ ఇచ్చారు.ఆ ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. నిందితుడు అల్లెన్ రిలీజ్ చేసినఓలేఖ ఆధారంగా టీవీ జర్నలిస్టు అడిగిన ప్రశ్నలకు ఆయన బదులు ఇచ్చారు.



2వ పేజీలో...

మెదక్ హైవేపై కాలిబూడిదైన

## ప్రైవేట్ బస్సు

### తప్పిన పెను ప్రమాదం

- సురక్షితంగా బయటపడ్డ డ్రైవర్, క్లీనర్
- రిపేర్ చేయించి హైదరాబాద్ వెళ్తుండగా ఘటన
- షార్ట్ సర్క్యూట్‌పై పోలీసుల అనుమానం, దర్యాప్తు

ఫొటో జర్నలిస్ట్ రఘురాయ్ మృతికి

## మోదీ సంతాపం

### క్రియేటివ్ దిగ్గజంగా గుర్తుండిపోతారని కితాబు



న్యూఢిల్లీ,: ప్రముఖ భారతీయ ఫోటో జర్నలిస్ట్ రఘు రాయ్ మృతికి ప్రధాని మోడీ సంతాపం ప్రకటించారు. ఆదివారం ఆయన కన్నుమూసిన సంగతి తెలిసిందే. క్యాన్సర్ మహమ్మారితో పాటు వృద్ధాప్య సంబంధిత సమస్యల కారణంగా 83 ఏళ్ల వయసులో ఆయన ప్రాణాలు కోల్పోయారు. రఘు రాయ్ మరణంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. సోమవారం ఎక్స్ వేదికగా ఆయనకు నివాళులర్పించారు. రఘు రాయ్ భారతదేశ జీవనశైలిని తన కెమెరా ద్వారా అద్భుతంగా బంధించిన క్రియేటివ్ దిగ్గజంగా గుర్తుండిపోతారని ప్రధాని పేర్కొన్నారు. మోదీ తన పోస్టులో.. పేర్కొన్నరు. రఘు రాయ్ ఫోటోగ్రఫీలో అసాధారణమైన సున్నితత్వం, వైవిధ్యం ఉండేవి. ఆయన ఫొటోగ్రఫీ భారతదేశంలోని వివిధ జీవన పార్శ్వాలను ప్రజలకు చేరువ చేసింది. రఘు రాయ్ మరణం ఫొటోగ్రఫీ, సాంస్కృతిక ప్రపంచానికి తీరని లోటు. ఈ విషాదకర సమయంలో నా ఆలోచనలు ఆయన కుటుంబసభ్యులు, అభిమానులు, ఫొటోగ్రఫీ రంగానికి చెందిన వారితో ఉన్నాయి. ఓం శాంతి' అని రాసుకొచ్చారు. రఘు రాయ్ 1942లో పంజాబ్‌లోని ఝుంగ్‌లో జన్మించారు. సివిల్ ఇంజినీరింగ్ చేసిన ఆయన 23 ఏళ్ల వయసులోనే ఫొటోగ్రఫీ వైపు వచ్చారు. 'ద స్టేట్స్‌మన్' వార్తా పత్రికలో ఫొటోగ్రాఫర్‌గా చేరారు. దాదాపు 60 ఏళ్ల పాటు ఫొటోగ్రాఫర్‌గా కొనసాగారు. ఎన్నో అద్భుతమైన చిత్రాలను ఆయన తీశారు. దేశంలో చోటుచేసుకున్న ఎన్నో ముఖ్య ఘట్టాలను, విషాదాలను తన కెమెరాతో బంధించారు. దలైలామా, మదర్ థెరీసా, సత్యజిత్ రే, హరి ప్రసాద్ చౌరాసియా, బిస్మిల్లా ఖాన్ వంటి ప్రముఖుల జీవితాల్లోని అరుదైన కోణాలను కెమెరాతో స్పృశించారు.



2వ పేజీలో...

కోర్టుపై తనకు నమ్మకం

## పోయింది

- అందుకే మీరు ఉన్నంత వరకు హాజరు కాను
- ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిపై కేజ్రీవాల్ వ్యాఖ్యలు
- ఈ మేరకు లేఖ విడుదలచేసిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ, ఏప్రిల్27 : ఢిల్లీ మద్యం విధానం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసును విచారిస్తున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఎదుట హాజరుకావడానికి ఆయన నిరాకరించారు. ఈ మేరకు ఆయన న్యాయమూర్తికి ఒక లేఖ రాస్తూ, కోర్టుపై తనకు 'నమ్మకం పోయిందని' సంచలన వ్యాఖ్యలు చేశారు. తన అంతరాత్మ ప్రభోదం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేజ్రీవాల్ వెల్లడించారు. 'న్యాయం జరుగుతుందన్న ఆశలు ఆవిరయ్యాయి. అందుకే మహాత్మా గాంధీ చూపిన సత్యాగ్రహ మార్గంలో నడవాలని నిర్ణయించుకున్నాను. వ్యక్తిగతంగా గానీ, కనీసం నా తరపు న్యాయవాది ద్వారా గానీ విచారణకుహాజరుకాను' అని ఆయన లేఖలో పేర్కొన్నారు. అయితే, చట్టపరంగా తనకు ఉన్న హక్కుల ప్రకారం ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టునుఆశ్రయిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# నేను రేపిస్టును కాదు.. నేను ఎవర్నీ రేప్ చేయలేదు



**మొదటిపేజీ తరువాయి...**

ఓ సందర్భంలో ట్రంప్ తన సహనాన్ని కోల్పోయారు. అనుమానిత షూటర్ అల్లెన్ ఓ మ్యానిఫెస్టోను రిలీజ్ ఛేశాడు. దాంట్లో ట్రంప్ వైఖరిని తప్పుపట్టాడు. ట్రంప్‌ను రేపిస్టుగా, ఫెడోఫైల్‌గా అతను పేర్కొన్నాడు. ఆ ఆరోపణల గురించి టీవీ యాంకర్ తన ఇంటర్వ్యూలో ట్రంప్‌ను అడిగారు. దానికి ఆయన స్పందిస్తూ తానేమీ రేపిస్టు కాదు అని, పెడోఫైల్‌ను కాదన్నారు. షూటర్ అల్లెన్ ఓ ర్యాడికల్ అయ్యాడని, అతను క్రీస్తు వ్యతిరేకిగా మారాడని, ఆ నిందితుడు ఆరోగ్యం సరిగా లేదని ట్రంప్ అన్నారు.

షూటర్ మ్యానిఫెస్టోను జర్నలిస్టు నోరా ఓడొన్నల్ చదువుతున్న సమయంలో ట్రంప్ అభ్యంతరం వ్యక్తం చేశారు. కానీ మీరు ఓ గమ్మత్తు మనుషులంటూ జర్నలిస్టుపై ట్రంప్ కామెంట్ చేశారు. ఆ షూటర్ మీ గురించే చెబుతున్నారని మీరు అనుకుంటున్నారా అని అడిగిన సమయంలో ఆ ప్రశ్నను దాటవేస్తూ.. తానేమీ పెడోఫైల్(పిల్లలను లైంగికంగా వేధించే వ్యక్తి) కాదన్నారు. షూటర్ మ్యానిఫెస్టో గురించి తనకు కూడా కొంత తెలిసిందని, అతను ర్యాడికల్‌లా మారాడని, తొలుత క్రైస్తవాన్ని నమ్మాడని, కానీ ఆ తర్వాత అతను క్రీస్తుకు వ్యతిరేకిగా మారినట్లు చెప్పారు. బహుశా అతని ఆరోగ్యం సరిగా లేదని భావిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు.

డెమొక్రటిక్ నేతలు ఇస్తున్న విద్వేష ప్రసంగాలను కూడా ట్రంప్ తప్పుపట్టారు. ఆ ప్రసంగాలు చాలా ప్రమాదకరమైనవని, దేశంలో రాజకీయ హింసకు అదే కారణమన్నారు. డిన్నర్ పార్టీలో నిందితుడు కాల్పులు జరుగుతున్న సమయంలో ప్రధాన వేదికపై ఉన్నట్లు చెప్పిన ట్రంప్.. అయితే అక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోవాలన్న ఉత్సాహంతో ఉండిపోయినట్లు తెలిపారు. కాల్పుల శబ్దం వినిపించిన సమయంలో తానేమీ ఆందోళన చెందలేదని ట్రంప్ అన్నారు. జీవితం అంటే ఏంటో తనకు తెలుసు అని, మనం ఓ క్రేజీ ప్రపంచంలో జీవిస్తున్నామన్న వాస్తవాన్ని తెలుసుకోవాలన్నారు. గడిచిన రెండేళ్లలో మూడోసారి ట్రంప్‌పై హత్యాయత్నం జరిగింది.

# తెలంగాణలో భగ్గుమంటున్న భానుడు..

**మొదటిపేజీ తరువాయి...**

ఇది సాధారణం కంటే 3.5 డిగ్రీలు అధికం కావడం గమనార్హం. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల మార్కును దాటాయి. పలు ప్రాంతాల్లో వడగాడ్పులు వీస్తుండటంతో జనం బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఈ ఎండల తీవ్రతకు రాష్ట్రంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో మాదినేని ఆరోగ్య బాబు (57) అనే రైతు పొలం పనులకు వెళ్లి వడదెబ్బకు గురై అక్కడికక్కడే మరణించారు. ఇదే తరహాలో నల్గొండ జిల్లా శాలిగౌరారానికి చెందిన ఎన్. యాదయ్య (56), సూర్యాపేట జిల్లా రాఘవపురానికి చెందిన రావుల వేలాద్రి (60) కూడా వ్యవసాయ పనులు చేస్తుండగా వడదెబ్బ తగిలి ప్రాణాలు విడిచారు. మధ్యాహ్న సమయాల్లో రైతులు, కూలీలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకారం రాబోయే రెండు రోజులు (ఇవాళ, రేపు) ఉష్ణోగ్రతలు మరో 1 నుంచి 2 డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది. దీంతో ఎండల తీవ్రత మరింత అధికం కానుంది. అయితే, ఈ భగభగల నుంచి ఉపశమనం కలిగించేలా వర్ష సూచన కూడా ఉంది. సోమవారం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో, మంగళవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురవవచ్చని ఐఎండీ



తెలిపింది. ఈ నెల29 నుంచి మే 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని హెచ్చరిస్తున్నారు. దాహం వేయకపోయినా తరచూ నీళ్లు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటివి తీసుకోవాలని సూచిస్తున్నారు. వేపుళ్లు, మసాలా పదార్థాలకు దూరంగా ఉండి, తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. గర్భిణులు, వృద్ధులు, చిన్నపిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్ ప్రమాణం



హైదరాబాద్, ఏప్రిల్27 : ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. గవర్నర్ కోటాలో కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రమాణస్వీకారం అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. తనకు మంత్రి పదవిపై ఆశ లేదని వ్యాఖ్యానించారు. పదవులు అనేవి శాశ్వతం కాదని స్పష్టం చేశారు. ఒకాయన తాను పోరాడాతానా లేదా అని అన్నారని.. తాను పోరాడి చూపిస్తానని చెప్పుకొచ్చారు. గతంలో తనపై అనేక కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయిన తన పని ఆగలేదని.. కొనసాగుతోందని స్పష్టం చేశారు. వివాదాస్పద సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. లక్ష్యాలను ఎంచుకొని పనిచేస్తానని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యమకారుల సమస్యలు, ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు.

**మొదటిపేజీ తరువాయి...**



ఇప్పటివరకు చేస్తున్న పనిని సమర్థవంతంగా పూర్తి చేయడానికి తనకు ఎమ్మెల్సీ ఉపయోగపడుతుందని వెల్లడించారు. జయశంకర్‌కు ఇచ్చిన మాట ప్రకారం ముందుకు పోతానని తెలిపారు. గతంలో ఏ రకంగా తన జీవన శైలి ఉందో.. భవిష్యత్తులో కూడా అదేవిధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను నిలబడతానని.. వారికి ఎప్పుడు అందుబాటులో ఉంటానని కోదండరాం పేర్కొన్నారు మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీగా తనను ప్రతిపాదించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి, మంత్రి మండలికి, పీసీసీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. మైనార్టీల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానన్నారు. రాజకీయాల్లో, జీవితంలో ఎత్తుపల్లాలు వస్తుంటాయి. అన్నింటినీ అధిగమిస్తూ ముందుకు సాగాలి. జూబ్లీహిల్స్‌లో ముస్లింల ఓట్ల కోసమే మంత్రి పదవి ఇచ్చారనేది వాస్తవం కాదు. సీఎం రేవంత్‌రెడ్డి మొదట్నుంచీ మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు.

# త్యాగాల పునాదులపై ఏర్పడ్డదే బీఆర్ఎస్

**మొదటిపేజీ తరువాయి...**

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..స్వీయ రాజకీయ శక్తిగా ఎదిగనప్పుడే సమస్యలకు చరమగీతం పాడవచ్చన్నారు. కేసీఆర్25 ఏండ్ల క్రితం జలదృశ్యంలో గులాబీ జెండా ఎత్తిపట్టారని గుర్తు చేశారు. 14 ఏండ్ల తన పోరాటంతో తెలంగాణ జాతిని ఐక్యం చేసి సబ్బండ వర్ణాలను ఏకతాటిపైకి తెచ్చి తెలంగాణ కలను సాకారం చేశారన్నాను. అడుగడుగునా పోరాటాలు చేస్తూ దిల్లీ మెడలు వంచిన పార్టీ బీఆర్ఎస్ అని కేటీఆర్ అన్నారు. పదేళ్ల పాలనలో మాజీ సీఎం కేసీఆర్.. రాష్టాన్ని అగ్రభాగాన నిలబెట్టారన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన పార్టీ జెండా ఎగురవేశారు. కాంగ్రెస్, భాజపా పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించి.. మళ్లీ బీఆర్ఎస్‌ను పట్టాలెక్కించేందుకు పోరాటం చేస్తామని వెల్లడించారు. రాష్టాన్ని కాపాడుకునేందుకు పార్టీ పునరంకితం అవుతుందని అన్నారు. సాధించిన తెలంగాణ కోసం అధికారం అప్పగిస్తే పదేండ్ల కాలంలో బాధ్యతగా పని చేసి అన్ని రంగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దారన్నారు. కానీ, రెండున్నర ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఆరాచక పాలన మొదలైందన్నారు. కాంగ్రెస పాలనకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల తరఫున పోరాడుతున్నది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఏ బాధ్యత అప్పగించినా బీఆర్ఎస్ పార్టీ సమర్థవంతంగా నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ ప్రజలకు స్వీయ రాజకీయ అస్తిత్వం ఉండాలని ప్రొ.జయశంకర్ అనేవారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్, బీజేపీ నుంచి రక్షించుకునేందుకు ఐక్యంగా పోరాడుదామన్నారు. 2028లో మళ్లీ కేసీఆర్‌ను సీఎంగా చేసేదాకా దండుగా కదం తొక్కుదామని పిలుపునిచ్చారు. కేసీఆర్ దిశానిర్దేశర కోసం గులాబీ దండు ఎదురుచూస్తోందన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వారియర్స్, పార్టీ కార్యకర్తలకు, జర్నలిస్టులకు,కవులు, కళాకారులు, ఉద్యోగులు సమస్త ప్రజానికానికి వినమ్ర ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రత, ఆర్థిక సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రత, ఆర్థిక సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సోమవారం హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలు, చిన్నారుల తక్షణ రక్షణ కోసం ఏర్పాటు చేసిన 'స్పందన' టీమ్‌లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న మహిళా సంక్షేమ పథకాలను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు, చిన్నారులకు వేగంగా రక్షణ కల్పించడమే ఈ టీమ్‌ల ప్రధాన ఉద్దేశ్యం. స్పందన సభ్యులకు బాధితుల పట్ల ఎలా వ్యవహరించాలి, నిందితులను ఎలా అదుపు చేయాలనే అంశంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఒక్కో ఏసీపీ (రూజా) జోన్‌కు రెండు స్పందన టీమ్‌లను కేటాయించారు. ఇవి డయల్ 100/112లతో అనుసంధానమై నిరంతరం అందుబాటులో ఉంటాయి. ఫిర్యాదు అందిన వెంటనే ఎటువంటి ఆలస్యం లేకుండా సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు భరోసా కల్పిస్తారు.

మహిళల పేరిటే రిజిస్ట్రేషన్లు..: మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక మార్పులను సీఎం ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

**మొదటిపేజీ తరువాయి...**

రాష్ట్రంలోని 67 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆర్టీసీలో 1000 బస్సులకు మహిళలనే యజమానులను చేశామని, సోలార్ ఎనర్జీ బిజినెస్‌లోనూ వారిని భాగస్వాములను చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా క్యాంటీన్లు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు, 'అమ్మ ఆదర్శం' పథకం ద్వారా పాఠశాలల నిర్వహణ బాధ్యతలను మహిళలకే అప్పగించామని గుర్తు చేశారు. కొత్తగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిటే రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు సీఎం తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి, వారిని పాలనలో భాగస్వాములను చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు నెలకు పెద్ద మొత్తంలో డబ్బు ఆదా అవుతోందని పేర్కొన్నారు.

బీజేపీ తీరుపై విమర్శలు..: మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. "మహిళా బిల్లు తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే. కానీ ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం బిల్లు వీగిపోతుందని తెలిసి కూడా మహిళలను అవమానించేలా వ్యవహరించింది. బీజేపీకి మహిళల పట్ల ఏనాడూ చిత్తశుద్ధి లేదు" అని విమర్శించారు. నేటికీ సమాజంలో మహిళల పట్ల ఉన్న వివక్షను పోగొట్టి, వారికి పూర్తి భద్రత కల్పించేందుకు షీ టీమ్స్, స్పందన వంటి వ్యవస్థలను మరింత పటిష్టం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# 144 ఏళ్ల క్రితం కేదార్‌నాథ్..

# అరుదైన ఫొటో పంచుకున్న ఆనంద్ మహీంద్రా

- **కేదార్‌నాథ్ 1882 నాటి అరుదైన ఫొటోను పంచుకున్న ఆనంద్ మహీంద్రా**
- **నాటి యాత్రకు రోడ్లు, రైళ్లు, హెలికాప్టర్లు లేవని గుర్తుచేసిన పారిశ్రామికవేత్త**
- **అప్పట్లో యాత్రకు సమయం, సహనం, విశ్వాసం ముఖ్యమని వ్యాఖ్య**
- **ప్రయాణాన్ని ఆస్వాదించే తత్వాన్ని కాపాడుకోవాలని సూచన**
- **ప్రస్తుత యాత్ర ప్రారంభమైన వేళ పాత జ్ఞాపకాలను గుర్తుచేసిన వైనం**



డిల్లీ: 2026 కేదార్‌నాథ్ యాత్ర ఘనంగా ప్రారంభమైంది. పరమశివుడి పవిత్ర క్షేత్రాల్లో ఒకటైన కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు శీతాకాలం తర్వాత తిరిగి తెరుచుకోవడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ఉత్తరాఖండ్‌లోని గర్వాల్ హిమాలయాల నడుమ కొలువైన ఈ శివయ్యను దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు కఠినమైన ప్రయాణాన్ని సైతం లెక్కచేయకుండా వస్తున్నారు. యాత్ర ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే రికార్డు స్థాయిలో భక్తుల రద్దీ కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా, ఒకప్పటి కేదార్‌నాథ్ యాత్ర ఎలా ఉండేదో గుర్తుచేస్తూ ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. ఆయన తన 'ఎక్స్' ఖాతాలో 1882లో తీసిన కేదార్‌నాథ్ ఆలయ అరుదైన ఫొటోను పంచుకున్నారు. ఇది కేదార్‌నాథ్‌కు సంబంధించిన అత్యంత పురాతన ఫొటోలలో ఒకటిగా భావిస్తున్నారు. ఈ ఫొటో తన దృష్టిని వెంటనే ఆకర్షించిందని ఆయన పేర్కొన్నారు. ఈ ఫొటో తీసిన సమయంలో కేదార్‌నాథ్‌కు చేరుకోవడానికి సరైన రోడ్లు, రైలు మార్గాలు గానీ, హెలికాప్టర్లు గానీ అందుబాటులో లేవని మహీంద్రా తన పోస్ట్‌లో గుర్తుచేశారు. "హిమాలయాల ఒడిలో కొలువైన శివయ్య నిలయం" అంటూ కేదార్‌నాథ్‌ను అభివర్ణించిన ఆయన, ఆ రోజుల్లో యాత్రకు వెళ్లాలంటే అపారమైన సమయం, సహనం, అన్నింటికీ మించి దృఢమైన విశ్వాసం ఉండాలని అన్నారు. యాత్రికులకు అప్పట్లో గమ్యం కంటే ప్రయాణమే యాత్రలో కీలకమైన అనుభూతిని ఇచ్చేదని ఆయన వివరించారు. ప్రస్తుతం సాంకేతికత పెరిగి, సౌకర్యాలు అందుబాటులోకి రావడం వల్ల ఎక్కువ మంది భక్తులు సులభంగా దర్శనం చేసుకోగలగడం మంచి పరిణామమేనని అంగీకరిస్తూనే, ఆయన ఒక ఆలోచన రేకెత్తించే ప్రశ్నను లేవనెత్తారు. "యాత్రలో నెమ్మదిగా ప్రయాణిస్తూ, ఆ ప్రయాణాన్ని ఆస్వాదించే తత్వాన్ని మనం కాపాడుకోవాల్సిన అవసరం లేదా?" అని ఆయన ప్రశ్నించారు. వేగం పెరిగిన ప్రస్తుత ప్రపంచంలో గమ్యం చేరడమే కాకుండా, ఆ ప్రయాణంలో లభించే అనుభవాన్ని కూడా మనం కోల్పోకుండా చూసుకోవాలనే సందేశాన్ని ఆయన తన పోస్ట్ ద్వారా పరోక్షంగా అందించారు.

## జాతీయ రాజకీయాల్లో లెజెండ్ రేవంత్..

## కాంగ్రెస్ ఎమ్మెల్యే హాట్ కామెంట్స్

హైదరాబాద్,:ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించబోతున్నారని ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న వేళ కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తాజాగా సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే లెజెండ్‌గా మారబోతున్నారని అన్నారు. ఇవాళ సీఎల్పీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎవరూ గుర్తు పట్టడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ కౌంటర్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి భారత జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యహరించబోతున్నారని, తలకాయ బాదుకున్నా దాన్ని మీరు ఆపలేరన్నారు. రాబోయేది మా ప్రభుత్వమే అంటున్న కేటీఆర్.. మీ ప్రభుత్వం ఎట్లా గెలుస్తుందని ప్రశ్నించారు. మీపై రేవంత్ రెడ్డి డేగకన్ను వేశారని వచ్చే ఎన్నికల్లో మీకు ఉన్న సీట్లు కూడా రావన్నారు.

## కోర్టుపై తనకు నమ్మకం పోయింది

**మొదటిపేజీ తరువాయి...**

ఇదిలా ఉంటే, సోమవారం విచారణకు కేజ్రీవాల్ గైర్హాజరు కావడంతో హైకోర్టు తదుపరి ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఒకవైపు బెంగాల్ ఎన్నికల వేడి, మరోవైపు కేజ్రీవాల్ చుట్టూ తిరుగుతున్న ఈ న్యాయ వివాదాలు దేశ రాజకీయాల్లో వేడిని పెంచుతున్నాయి. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌తో పాటు ఇతర నిందితులను ట్రయల్ కోర్టు గతంలో విడుదల చేసింది. దీనిని సవాలు చేస్తూ సీబీఐ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారిస్తున్నారు. అయితే, ఈమె గతంలో కేజ్రీవాల్ అరెస్ట్‌ను సమర్థిస్తూ తీర్పునిచ్చారని, అలాగే ఆమె కుటుంబ సభ్యులకు ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయని ఆరోపిస్తూ.. ఈ కేసు నుంచి ఆమె తప్పుకోవాలని కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. గత ఏప్రిల్ 20 ఈ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ కొట్టివేశారు. 'న్యాయమూర్తుల నిజాయతీని లిటిగెంట్లు విచారించలేరు. కేవలం ఊహల ఆధారంగా రీక్యూసల్ కోరలేరు' అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఒక మాజీ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి, స్వయంగా న్యాయమూర్తికి వ్యతిరేకంగా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. న్యాయవ్యవస్థపై కేజ్రీవాల్‌కు గౌరవం లేదని బీజేపీ విమర్శిస్తుంటే, తమ నాయకుడికి అన్యాయం జరుగుతోందని ఆప్ నేతలు ఆరోపిస్తున్నారు.

## మెదక్ హైవేపై కాలిబూడిదైన ప్రైవేట్ బస్సు

**మొదటిపేజీ తరువాయి...**

మెదక్ : మెదక్ జిల్లాలో జాతీయ రహదారి 44పై ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మాసాయిపేట వద్ద ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగి, క్షణాల్లోనే పూర్తిగా దగ్ధమైంది. ఈరోజు తెల్లవారుజామున ఈ ఘటన జరిగినప్పుడు బస్సులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడం, డ్రైవర్, క్లీనర్ అప్రమత్తంగా వ్యవహరించి బయటకు దూకేయడంతో పెను ప్రమాదం తప్పింది. పోలీసుల వివరాల ప్రకారం, ఈ బస్సులో సాంకేతిక సమస్య తలెత్తడంతో మరమ్మతుల కోసం హైదరాబాద్ నుంచి మెదక్‌కు తీసుకొచ్చారు. రిపేర్ పూర్తయ్యాక సోమవారం తెల్లవారుజామున డ్రైవర్, క్లీనర్‌తో కలిసి హైదరాబాద్‌కు తిరుగు పయనమైంది. మాసాయిపేట సమీపించగానే ఇంజిన్ భాగం నుంచి పొగ, మంటలు రావడాన్ని డ్రైవర్ గమనించారు. వెంటనేబస్సును రోడ్డు పక్కన నిలిపివేసి, క్లీనర్, డ్రైవర్ ఇద్దరూ కిందకు దూకేసి, సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గంటపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే, అప్పటికే బస్సు పూర్తిగా కాలి బూడిదైంది. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపైకొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, మరమ్మతుల సమయంలో జరిగిన లోపమా? లేక షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగిందా? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# సంపాదకీయం

## రాజకీయ ప్రత్యర్థులుగా ఆడపడుచులు

సాధారణంగా రాజకీయ పార్టీలు వేర్వేరు మార్గాల్లో వెళ్తుంటాయి. సిద్ధాంతాలతో పాటు భావజాలం వేరువేరుగా ఉంటుంది. అంతిమంగా ప్రజలకు మేలు చేయడమే కానీ.. వెళ్లే మార్గాలు వేర్వేరుగా ఉంటాయి. కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన విపక్షాలుగా ఉన్న వైయస్సార్ కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు ఒకే సారూప్యతతో ముందుకు వెళ్లడం విశేషం. చాలా అంశాల్లో ఆ రెండు పార్టీలు ఒకే విధానంతో ముందుకు వెళ్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఒకే రకమైన వ్యవహార శైలి.. ఒకే రకమైన భావజాలం రెండు పార్టీల్లోనూ స్పష్టంగా కనిపిస్తోంది.అలా జరుగుతుందా కేసీఆర్, జగన్ నేతలూ మూడో ఫ్రంట్ కడతారా. దేశ రాజకీయాల్లో కీలకమైన మలుపు తిప్పుతారా ఇవన్నీ ప్రశ్నలే. ఇంకా చెప్పాలీ అంటే ఊహాగానాలే కూడా. ఎందుకంటే ఈ ఇద్దరూ రాజకీయంగా మంచి స్నేహితులు అని ప్రచారంలో ఉన్నా ప్రస్తుతం ఇద్దరి రాజకీయాలూ కొంత ప్రతికూల వాతావరణంలో సాగుతున్నాయి. ఇద్దరూ మాజీ సీఎంలు అయ్యారు. ఇద్దరూ విపక్షంలోకి వచ్చేసారు. రెండు చోట్లా బలమైన ముఖ్యమంత్రులతో పోరాటం చేయాల్సి వస్తోంది. దానికి తోడు ఇద్దరి రాజకీయ ప్రత్యర్థులు వేరుగా ఉన్నారు. ఏపీలో టీడీపీతో జగన్ ఫైట్ చేస్తున్నారు. అవతల కాంగ్రెస్ తో కేసీఆర్ రాజకీయ యుద్ధం చేస్తున్నారు. అంతే కాదు జగన్ బీజేపీ పట్ల సాఫ్ట్ కార్నర్ తో ఉంటున్నారు. కేసీఆర్ కి తెలంగాణాలో బీజేపీ కూడా ఒక రాజకీయ ప్రత్యర్థి గానే ఉంది అన్నది రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు ఇదిలా ఉంటే కేంద్రంలోని బీజేపీ నాయకత్వం లో నడిచే ఎన్డీయే ప్రభుత్వం ఏ బిల్లు ప్రవేశపెట్టినా జగన్ పార్టీ వైసీపీ మద్దతు ఇస్తోంది. తాజాగా డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది అంతా కూడా తమకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని గగ్గోలు పెడుతున్న వేళ జగన్ మద్దతు ఇచ్చారు. అక్కడితో ఆగకుండా ఆయన జాతీయ స్థాయిలో విపక్షాల తీరుని గట్టిగా విమర్శించారు. బీజేపీకి మద్దతుగా మాట్లాడారు. ఇదే మరింతగా న్యూట్రల్ రాజకీయ వర్గాలకు సైతం ఆగ్రహం కలిగేలా చేసింది అని అంటున్నారు. జగన్ బీజేపీకి సరెండర్ అయిపోయారు అంటూ కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నుంచి విమర్శలు వచ్చిపడ్డాయి. ఈ నేపథ్యంలో వైఎస్సార్ కి అత్యంత సన్నిహితుడు జగన్ వైసీపీని పెట్టిన తొలి నాళ్ళలో ఆయనతో కలిసి పనిచేసిన మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకుడు గోనే ప్రకాశరావు అయితే జగన్ తీరుని పూర్తిగా తప్పుపట్టారు. జగన్ ఉంటే ఎన్డీయేలో ఉండాలి లేకపోతే ఇండియా కూటమిలో ఉండాలి. అటూ ఇటూ కాకుండా ఏమిటీ రాజకీయ వైఖరి అంటూ గోనె దుయ్యబెట్టారు. కాంగ్రెస్ కి మద్దతు ఇవ్వడం ఇష్టం లేకపోతే కేసీఆర్ తో కలసి జగన్ మూడో ఫ్రంట్ ఏర్పాటు చేసుకోవచ్చు కదా అని కీలక సలహా కూడా ఇచ్చారు. మీ ఇద్దరూ మిత్రులే కదా అని కూడా అన్నారు. ఈ విధంగా బయట ఉంటూ ఎన్డీయేకు మద్దతు ఇవ్వడమేంటని ఎకసెక్కమాడారు. స్టూడెంట్స్‌పై వేధింపుల ఆరోపణలు నిజమేగోనె ప్రకాశరావు ఇచ్చిన సలహా బాగానే ఉన్నా అది కుదిరే పనేనా అని అంటున్నారు. కేసీఆర్ సీఎం గా ఉన్నపుడు బీఆర్ఎస్ పేరుతో ప్రయోగాలు చేసిందే మూడో ఫ్రంట్ కోసం. కానీ అసలుకే ఎసరు వచ్చింది.. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఎప్పుడు ఫామ్ హౌస్ కే పరిమితం అవుతున్నారు. ఆయన ప్రజల్లోకి వచ్చింది చాలా తక్కువ. అలాగని అసెంబ్లీకి వెళ్ళరు. టైగర్ కు టైం వచ్చింది అంటూ పార్టీ శ్రేణులు గర్వంగా చెబుతుంటాయి. కానీ ఆయన ప్రజల్లోకి వచ్చింది లేదు. ఏపీలో జగన్మోహన్ రెడ్డి తీరు సైతం అలానే ఉంటుంది. ఆయన ప్యాలెస్ ల చుట్టూ తిరుగుతుంటారు. వారంలో నాలుగు రోజులపాటు బెంగళూరు ఎలాహంక ప్యాలెస్ లో ఉంటారు. మూడు రోజులు తాడేపల్లి ప్యాలెస్ లో గడుపుతారు. ఇప్పుడు హైదరాబాద్ ప్యాలెస్ కి వెళ్తానంటున్నారు. ఈయన సైతం అసెంబ్లీకి హాజరు కావడం లేదు. ప్రజల మధ్యకు వచ్చే సాహసం చేయడం లేదు. అయినా సరే వచ్చే ఎన్నికల్లో తమదే అధికారం అని ఈ ఇద్దరు నేతలు చెబుతున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం విషయంలో సైతం వీరు సానుకూలంగానే ఉంటున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అయితే కెసిఆర్ ప్రధాని నరేంద్ర మోడీని టార్గెట్ చేసుకుంటూ మాట్లాడేవారు. వ్యక్తిగత విమర్శలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ కేంద్రానికి చిన్న విమర్శ కూడా చేయడం లేదు. జగన్మోహన్ రెడ్డి తీరు గురించి చెప్పనవసరం లేదు. విమర్శలు చేయలేదు సరి కదా.. తిరిగి వ్యతిరేక కూటమికి మద్దతు తెలుపుతున్నారు. అప్పట్లో ప్రత్యేక హోదా విషయంలో చిన్నపాటి విమర్శలు కూడా చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి కూడా లేదు. రెండు పార్టీలకు ఆడపడుచుల బెడద తప్పడం లేదు. ఏపీలో సోదరుడు జగన్మోహన్ రెడ్డిని విభేదిస్తున్నారు షర్మిల. రాజకీయ ప్రత్యర్థులుగా మారిపోయారు. తెలంగాణలో సోదరుడు కేటీఆర్ తో పాటు తండ్రిని వ్యతిరేకిస్తున్నారు కవిత. ఘాటైన విమర్శలు చేస్తూ సొంత పార్టీ ఏర్పాటుకు సన్నాహాలు చేసుకుంటున్నారు కవిత. అయితే ఈ ఇద్దరు ఆడబిడ్డలకు సోదరుల కాలకేయ సోషల్ మీడియా సైన్యం చుక్కలు చూపిస్తోంది. మరోవైపు ఏపీలో జగన్మోహన్ రెడ్డి, తెలంగాణలో కేటీఆర్ పాదయాత్రలకు సిద్ధపడుతున్నారు. వారికి పోటీగా చెల్లెలు సైతం పాదయాత్ర దిశగా ఆలోచనలు చేస్తున్నారట. మరోవైపు జగన్మోహన్ రెడ్డి బయటకు వస్తే ఎలివేషన్లు మామూలుగా ఉండవు. చిన్నపిల్లల సీన్ క్రియేట్ చేస్తారు. జగన్ మామయ్య అంటూ గుక్క తిప్పి ఏడుస్తారు. అయితే ఈ ఎలివేషన్లు వెనుక ఐప్యాక్ హస్తం ఉంటుంది. అటువంటిదే ఇటీవల తెలంగాణలో కెసిఆర్ కూడా చేసి చూపించారు. జగిత్యాల సభకు వెళ్తున్న క్రమంలో ఓ తండ్రి చెంతనే ఉన్న పిల్లకు ఫ్లయింగ్ కిస్ ఇచ్చి ఆశ్చర్యపరిచారు. అదంతా ఎలివేషన్లలో భాగమేనని తెలుస్తోంది. ఇలా ఆ రెండు పార్టీల భావసారుప్యత ప్రతి దాంట్లోనూ కనిపిస్తోంది.ఇపుడు తెలంగాణాలో అధికారం దక్కించుకోవడమే కేసీఆర్ ప్రధాన లక్ష్యం. జగన్ విషయం చూస్తే ఆయన ఏపీ గడప దాటి బయట రాజకీయాలు చేసేందుకు అసలు ఇష్టపడరు. కేవలం ఆంధ్రాకే పరిమితం అవుతూ వస్తున్నారు. పైగా బీజేపీ పట్ల సానుకూలంగా ఉంటూ వస్తున్నారు. దానికి కారణం ఎవరికీ తెలియదు కానీ కాంగ్రెస్ వ్యతిరేకత అని అంటున్నారు. ఇక 2029 లో దేశంలో రెండే కూటములు పోటీ పడే సీన్ ఉంది. అవి ఎన్డీయే ఇండియా కూటములు. జగన్ కి ఇండియా కూటమి బహు దూరం. అందులో కాంగ్రెస్ ఉంది కాబట్టి చేరే ప్రసక్తి లేదు. అలాగని ఎన్డీయేలో చేరాలీ అంటే అందులో ఇప్పటికే చంద్రబాబు పవన్ ఉన్నారు. పైగా తనకు ఉన్న మైనారిటీ ఓట్లు పోతాయని జగన్ బాహాటంగా పొత్తు పెట్టుకోరు. అలాగని బీజేపీకి కాంగ్రెస్ కి సమ దూరం పాటించేది కూడా లేదని అంటున్నారు. మొత్తం మీద జాతీయ స్థాయిలో వైసీపీది ఒక నిలకడ లేని రాజకీయం అని ప్రత్యర్థులు విమర్శిస్తున్నా వైసీపీ అధినాయకత్వం మాత్రం తన రూటే సెపరేట్ అంటోంది. సో మూడో ఫ్రంట్ ముచ్చట అయితే జగన్ కేసీఆర్ లు చేసేది ఉండదనే అంటున్నారు. ఒకవేళ బీజేపీ ఓటమి చెంది కేంద్ర రాజకీయాల్లో మూడవ కూటమిగా ఎవరైనా ముందుకు వస్తే అందులో వైసీపీ కీలకంగా వ్యవహరించవచ్చు అని అంటున్నారు. అలాంటి కూటమికి కేసీఆర్ మద్దతు కూడా ఉండే చాన్స్ ఉందని అంటున్నారు.

# స్ట్రీట్ ఫుడ్ తో జర జాగ్రత్త...!



బిజీ లైఫ్ లో అందరూ బిజీ బిజీగా ఉంటున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వ్యాపారస్తులు రోజుకు ఎక్కువ గంటలు పనిచేస్తూ తమ జీవితాన్ని గడుపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు మొదలుకొని వృద్ధుల వరకు ఏదో ఒకటి తిని, పూట గడుపుతున్నారు. ఇలా గల్లీ మొదలుకొని పట్టణాల వరకు వీధులలో అనేక వ్యాపారాలు కనిపిస్తుంటాయి. ఆ వీధులలో కనబడేటటువంటి ఆహార పదార్థాలను ప్రస్తుత కాలంలో అందరూ భుజిస్తున్నారు. టిఫిన్లు, చాట్, మిర్చి, కట్లెట్, పానీపూరి, పావు బజ్జి, సమోసా తోపాటు రకరకాల వస్తువులతో రకరకాల పదార్థాలను తయారుచేసి వీధులలో అమ్ముతూ జీవనం సాగిస్తున్నారు.ఆ వీధుల్లో తయారు చేసినటువంటి వాటిని సమాజంలోని అన్ని రకాల వ్యక్తులు తింటున్నారు.ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి బస్సులో కానీ,రైల్లో కానీ,తమ వ్యక్తిగత వాహనాలలో కానీ ప్రయాణం చేసినప్పుడు కూడా ఆయా స్టేషనులలో దొరికే పదార్థాలను,రోడ్ సైడ్, వీధులలో దొరికే పదార్థాలను, సైతం తింటూ గడుపుతున్నారు.ఇలా వీధులలో తయారు చేసేటువంటి వీధి ఫుడ్స్ ఆరోగ్యానికి మంచిది కాదు.ఎందుకంటే ఎక్కువ క్యాలరీ కంటెంట్ మరియు గుండె ఆరోగ్యంగా ఉండకపోవడం వంటివి చూస్తుంటాం.అవి మీ ఆరోగ్యాన్ని అధ్వాన్నంగా చేస్తాయి.అత్యంత ప్రజాదరణ పొందిన వీధి ఆహారాలు ఏదో ఒక సమయంలో వేయించబడతాయి.ఆలూ టిక్కీ,కచోరీ, ఆలూ నిండిన సమోసాలు,చోలే భతురే,పావ్ భాజీ వంటి వాటిలో ఎక్కువ భాగం వేయించినవే.(త్వరగా తయారయ్యేలా చేస్తాయి), కొవ్వు మరియు సోడియం అధికంగా ఉంటాయి. ఫైబర్, విటమిన్లు మరియు ఖనిజాలు తక్కువగా ఉంటాయి.అనుకున్నదానికంటే ఈ ఆహారాలు చాలా అనారోగ్యకరమైనవి.ట్రాన్స్ వంటి ఈ ఆహారాన్ని నూనెలో డీప్ ఫ్రై చేస్తారు.వీటిని వేయించడానికి వాడిన నూనెను పదే పదే ఉపయోగిస్తారు.తరచుగా రోజుల వ్యవధిలో వాడటం వల్ల అనేక సమస్యలు వస్తాయి.మొదట ఇది సహజంగా అధిక సంతృప్త కొవ్వును కలిగి ఉన్న నూనెలో వేయించినది.ఎందుకంటే ఇది చౌకైనది.అప్పుడు నూనె రోజు వేడి చేయబడుతుంది.నూనెను ఎక్కువసేపు వేడి చేసే ఈ ప్రక్రియ నిజంగా ఆహారంలో ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్ కంటెంట్‌ను పెంచుతుంది.యూ ఎస్ వంటి దేశాల్లో, ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఆహారాలు నిషేధించబడ్డాయి.ఎందుకంటే ఈ ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్స్ ప్రాథమికంగా మీ రక్తప్రవాహంలోకి ప్రవేశిస్తాయి.శరీరం వాటిని ప్రాసెస్ చేయలేనందున అప్పుడు ధమనులు మూసుకుపోతాయి.ఇది క్యాన్సర్లు,హృదయ సంబంధ వ్యాధులు,మధుమేహం మరియు అనేక దీర్ఘకాలిక వ్యాధులకు కూడా దారి తీస్తుంది.క్యాలరీ సాంద్రత చూస్తే ఇది మీకు తెలిసిన విషయమే కానీ ఒక విషయం చెప్పాలంటే, న్యూట్రిషన్ అండ్ ఫుడ్ సైన్స్ జర్నల్ ప్రకారం భారతీయ స్నాక్స్ చాలా శక్తితో కూడుకున్నవి.సుమారు 100 గ్రాముల లో 148-603కి.కాలరీ మరియు ట్రాన్స్-ఫ్యాట్ 0.1 నుండి 19.8 గ్రా.వరకు ఉంటుందని తెలుపుతుంది.ఈ వీధి ఆహారాలు అధిక ఉష్ణోగ్రతల వద్ద వేయించబడతాయి.త్వరగా వేయించడానికి,పెద్ద పరిమాణంలో ఉత్పత్తి అవుతాయి. డీప్ ఫ్రైయింగ్ కోసం నూనెను పదే పదే ఉపయోగించడం వల్ల, క్యాన్సర్ ప్రమాదానికి దోహదపడే పెద్ద మొత్తంలో ఫ్రీ రాడికల్స్ ఉన్న వాటి స్మోక్ పాయింట్లను దాటి వెళ్లేలా చేస్తుంది.ఫ్రీ రాడికల్స్ యొక్క గుణాన్ని ముగించడానికి యాంటీ ఆక్సిడెంట్ రిచ్ ఫుడ్స్ ను ఉపయోగిస్తారు.గ్లూకోజ్ స్పైకింగ్ చూస్తే దాదాపు అన్ని స్ట్రీట్ ఫుడ్స్‌లో మైదా వంటి ప్రధాన పదార్థం ఉంటుంది.ఇది అధిక గ్లైసెమిక్ సూచికను కలిగి ఉండి,ఇది మీ రక్తంలో చక్కెరను పెంచి,కొవ్వు నిల్వను ప్రోత్సహిస్తుంది.అంతేకాకుండా మధుమేహం మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది.సోడియం లోడ్ కుడా షెల్ఫ్ లైఫ్ మరియు రుచిని పెంచడానికి, ఉప్పుతో లోడ్ చేయబడిన వీధి ఆహారాలు చూసినట్లుయితే ఒక చికెన్ బర్గర్ లేదా ఒక చిన్న ఫ్రెంచ్ ఫ్రైస్ ప్యాక్‌లో 1000 మిల్లీ గ్రాముల కంటే ఎక్కువ సోడియం ఉంటుంది.ఉప్పు అధిక వినియోగం రక్తపోటుకు దారి తీస్తుంది.నీటి నిలుపుదలకి కూడా దారి తీస్తుంది.నీటి బరువును తగ్గించడానికి చిట్కాలను కుడా తెలుసుకొని ఉపయోగించాలి.వీధి ఆహార పదార్థాలను అపరిశుభ్రంగా నిర్వహించడం,అసురక్షిత నీటి వినియోగం మరియు వీధి కాలుష్యానికి గురికావడం వంటివి కనపడుతుంది.వీధి ఆహారాన్ని తినేటప్పుడు ఆ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి.వీధి ఆహారం యొక్క అపరిశుభ్రమైన పరిస్థితులకు అనేక అంశాలు దోహదం చేస్తాయి.వర్షపు నీరు మురుగుతో కలిసిపోయి,ఆహార తయారీలో ఉపయోగించే నీటి వనరులను కలుషితం చేస్తుంది.ఆ నీటిలో ఈగలు,దోమలు,బొద్దింకలు మరియు ఎలుకలను సైతం గమనించవచ్చు.ఇవన్నీ వ్యాధిని కలిగించే బాక్టీరియాని కలిగి ఉంటాయి.వీధి ఆహారాన్ని సరిగ్గా తయారు చేయకపోవడం లేదా నిల్వ చేయడం వల్ల ఇన్ఫెక్షన్లు మరియు ఇతర అనారోగ్యాలు వస్తాయి.స్ట్రీట్ ఫుడ్‌కి సంబంధించిన ప్రాథమిక ఆందోళనల్లో ఒకటి ఆహారం ద్వారా వచ్చే అనారోగ్యాల ప్రమాదం.వీధి ఆహార విక్రేతలు ఎల్లప్పుడూ స్థాపించబడిన రెస్టారెంట్‌ల వలె అదే కఠినమైన ఆహార భద్రత మరియు పరిశుభ్రత ప్రమాణాలకు కట్టుబడి ఉండవు.నాణ్యత లేని ఆహార నిర్వహణ,సరిపోని శీతలీకరణ లేదా అపరిశుభ్రమైన పరిస్థితులు వంటి కారకాల వల్ల ఆహారం కలుషితమై బ్యాక్టీరియా,వైరస్‌లు లేదా పరాన్నజీవుల వ్యాప్తిని పెంచుతాయి.వీధి ఆహారం తరచుగా బహిరంగ ప్రదేశాలలో తయారు చేయబడుతుంది,ఇక్కడ దుమ్ము, కాలుష్యం, కీటకాలు లేదా జంతువుల నుండి కలుషితమయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.విక్రయ కారులు సరైన శుభ్రత పాటించ కుండా బహుళ ఆహార పదార్థాల కోసం ఒకే పాత్రలను వాడినప్పుడు హానికరమైన బ్యాక్టీరియా వ్యాప్తి చెందుతుంది.వీధి ఆహారంలో ఉపయోగించే పదార్థాల నాణ్యత మరియు తాజాదనం గణనీయంగా మారుతుంది.స్ట్రీట్ ఫుడ్‌లో తరచుగా సమగ్ర పోషక సమాచారం ఉండదు,తినే ఆహారంలోని ఖచ్చితమైన పోషకాహారాన్ని అంచనా వేయడం సవాలుగా మారుతుంది. మీకు నిర్దిష్ట ఆహార పరిమితులు, అలర్జీలు లేదా పోషకాల తీసుకోవడంపై జాగ్రత్తగా పర్యవేక్షించాల్సిన ఆరోగ్య పరిస్థితులు ఉంటే ఇది ఆందోళన కలిగిస్తుంది.వీధి ఆహార పదార్థాలలో అనారోగ్యకరమైన కొవ్వులు, సోడియం మరియు అదనపు చక్కెరలు ఎక్కువగా ఉంటాయి.పేరున్న మరియు బిజీగా ఉండే ఆహార విక్రయదారులను ఎంచుకోండి. ఎందుకంటే వారు ఎక్కువ పదార్థాల టర్నోవర్‌ను కలిగి ఉంటారు మరియు మెరుగైన పరిశుభ్రత పద్ధతులకు కట్టుబడి ఉంటారు.తాజాగా తయారుచేసిన వస్తువులను ఎంచుకోండి.పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి ఆహార పదార్థాల వినియోగం పెరుగుతున్న కారణంగా పిల్లల ఆరోగ్యంపై దీని ప్రభావం పెరుగుతోంది.వీధి వ్యాపారులు తరచుగా ఖర్చులను తగ్గించుకోవడానికి అపరిశుభ్రమైన నీరు వంటి నాణ్యత లేని పదార్థాలను ఉపయోగిస్తారు.దీని వల్ల డయేరియా, టైఫాయిడ్ వంటి నీటి ద్వారా వచ్చే వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.పదార్థాల అక్రమ నిల్వ మరియు నిర్వహణ బ్యాక్టీరియా పెరుగుదలకు దారి తీస్తుంది, ఫలితంగా ఫుడ్ పాయిజనింగ్ వస్తుంది.కలుషితమైన వీధి ఆహారాలు గ్యాస్ట్రోఎంటెరిటిస్ వంటి ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి.అధిక కేలరీల తీసుకోవడం స్థూలకాయానికి దోహదం చేస్తుంది, మధుమేహం, రక్తపోటు మరియు హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.వీధి వ్యాపారులు పరిశుభ్రత ప్రమాణాలకు కట్టుబడి ఉండేలా చూసుకోవడం వల్ల కాలుష్య ప్రమాదాలను తగ్గించవచ్చు.ప్రభుత్వాలు కఠినమైన ఆహార భద్రతా నిబంధనలను అమలు చేయాలి. ఫుడ్ సేఫ్టీ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి.అప్పుడే వీధుల్లో తయారు చేసినటువంటి ఆహార పదార్థాలు నాణ్యతగా తయారుచేస్తారు.వాటిని తిన్నప్పుడు ఎటువంటి ఇబ్బందులు కలగవు.



వాస్యకర్త:
డాక్టర్ మోటె చిరంజీవి,
సామాజికవేత్త,విశ్లేషకులు. సెల్ : 9949194327.

# న్యాయవాదిపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలి



### నిందితులను శిక్షించాలని డిమాండ్
### విధులు బహిష్కరించిన న్యాయవాదులు

కోరుట్ల (తెలంగాణ వాణి): సీనియర్ న్యాయవాది గంగుల సత్యార్థప్రకాశ్ పై దాడి హేమమైన చర్య అని న్యాయవాదులకే రక్షణ కరువైతే సామాన్యుల పరిస్థితి ఏంటి అని ఇట్టి విషయం ప్రజలు ఒక చర్చలు మారిందని తెలుపుతూ సోమవారం కోరుట్లలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసో సియేషన్ అధ్యక్షులు తోట ఆంజనేయులు మాట్లాడుతూ ఒక సీనియర్ న్యాయవాదిపై దాడి చేయడం హేమమైన చర్యని న్యాయవ్యవస్థలో న్యాయవాదులకే రక్షణ కరువైతే సామాన్యంగా పరిస్థితి ఏంటని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా దాడికి పాల్పడిన నిందితులను అరెస్టు చేసి దాడి వెనుక ఎంతటి వారున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రధాన కార్యదర్శి సుతారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 24 శుక్రవారం రాత్రి ఆఫీస్ పని ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మాస్కులు ధరించి సీనియర్ న్యాయవాదిపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని దాడి జరిగి మూడు రోజులు జరుగుతున్న పోలీసులు నిందితులను పట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని, నిందితులను గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బార్ అసోసియేషన్ పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలువురు బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో న్యాయవాదులకే రక్షణ కరువైతే సామాన్యుల పరిస్థితి ఏంటని ఒక సీనియర్ న్యాయవాదిపై ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరమని ఇప్పటికైనా పోలీసులు నిందితులను త్వరగా అరెస్టు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి నిందితులను పట్టుకునే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.అనంతరం బార్ అసోసియేషన్ పక్షాన కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ కు వినతి పత్రాన్ని అందజేస్తూ నిందితులను పట్టుకొని శిక్షించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తోట ఆంజనే యులు ప్రధాన కార్యదర్శి సుతారి శ్రీనివాస్ పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

జయశంకర్ భూపాలపల్లి (తెలంగాణ వాణి): వైద్య కళాశాల మరియు వైద్య విద్యార్థుల వసతి భవనం (హాస్టల్) పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ బి, వైద్య కళాశాల ప్రిన్సిపల్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, టీజీఎంఐడీసీ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో లేవని, చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నప్పటికీ పనులు ఆలస్యమవ్వడం సరికాదన్నారు. పనుల్లో వేగం పెంచేందుకు లేబర్ మొబిలైజేషన్‌ను పెంచాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరపు వైద్య అడ్మిషన్లు పూర్తి అయి విద్యార్థులు కళాశాలకు రానున్న నేపథ్యంలో, అప్పటికి అన్ని నిర్మాణ పనులు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా బెడ్స్, ఫర్నిచర్ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటులో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు



సమన్వయంతో పనిచేసి పనులను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా రాజేంద్రప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, టిజి ఎం ఎస్ ఐడిసి ఏఈ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్థులను వెంటనే పరిష్కరించాలి



జయశంకర్ భూపాలపల్లి, (తెలంగాణ వాణి): ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అనంతరం శాఖల వారీగా పెండింగ్ ఉన్న దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వచ్చే సోమవారం నాటికి పరిష్కరించాలని ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చి ప్రజలు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో దరఖాస్తులు చేస్తున్నారని, పరిష్కారంలో జాప్యం వహించొద్దని తెలిపారు. ప్రతి అధికారి బాధ్యతగా దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ రోజు జరిగిన ప్రజావాణిలో ప్రజల నుండి 73 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణకు భూమి పూజ

రాజపేట (తెలంగాణ వాణి విలేకరి) మండలం లోని కుర్రారం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహావిష్కరణకు భూమి పూజ చేశారు. కార్యక్రమం కాటమయ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు గౌడ సంఘం నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మనిషికి మనిషి తోడు కాదా?

## కాపురాల్లో నిప్పులు పోస్తున్న టెక్నాలజీ



ఒకప్పుడు మనిషికి ఏదైనా బాధ కలిగినా లేదా ఇంట్లో గొడవలు జరిగినా పక్కన ఉన్న వారితోనో లేదంటే ఆత్మీయులతోనో చెప్పుకునేవారు. కానీ ఇప్పుడు కాలం మారింది. చేతిలో ఉన్న ఫోనే ప్రపంచంగా బతుకుతున్న నేటి తరానికి కృత్రిమ మేధ ఒక కొత్త సలహాదారుగా మారింది. అది ఇచ్చే సలహాలు జీవితాలను చక్కదిద్దుతున్నాయా లేక ఉన్న బంధాలను తెంచుతున్నాయా అనే చర్చ ఇప్పుడు మొదలైంది. ఒక డెబ్బై ఐదేళ్ల వృద్ధుడు తన భార్యకు విడాకులు ఇచ్చి ఒక యంత్రంతో ప్రేమలో పడటం వంటి వింత సంఘటనలు ఇప్పుడు సమాజంలో ఆందోళన కలిగిస్తున్నాయి.

యంత్రాల మాయలో బంధాలు: అమెరికా మరియు ఐరోపా దేశాల్లో అనేకమంది తమ భాగస్వాముల కంటే కూడా చాట్ బాట్ ల మీద ఎక్కువ ఆధారపడుతున్నారు. తమ మనసులోని మాటలను యంత్రంతో పంచుకోవడం వల్ల అది ఇచ్చే ప్రతిస్పందనలను గుడ్డిగా నమ్ముతున్నారు. ఈ యంత్రాలు కేవలం మనకు నచ్చేలా మాత్రమే మాట్లాడతాయి. అంటే మనం మన భాగస్వామి గురించి ఏదైనా నెగిటివ్ గా చెబితే అది కూడా అవును వారు తప్పు చేస్తున్నారు అని మన అభిప్రాయాన్ని బలపరుస్తుంది. దీనివల్ల సమస్యను పరిష్కరించుకోవడానికి బదులు బంధాన్ని తెంచుకోవడమే సరైన మార్గం అని నిర్ణయించుకుంటున్నారు. ఎదుటి మనిషి అభిప్రాయాన్ని వినకుండా కేవలం యంత్రం చెప్పిన మాటలనే నిజమని నమ్మడం వల్ల విడాకుల వరకు వెళ్తున్నారు.

భారతదేశం వంటి దేశాల్లో సంప్రదాయ కుటుంబ వ్యవస్థలు మరియు సామాజిక కట్టుబాట్లు ఈ ప్రభావాన్ని కొంతవరకు అడ్డుకుంటున్నాయి. అయినప్పటికీ యువతలో ఈ ధోరణి పెరుగుతోంది. ఒక మనిషి మరొక మనిషిని అర్థం చేసుకునే క్రమంలో ఉండే సహనం యంత్రాల వద్ద ఉండదు. యంత్రం ఎప్పుడూ మనకు అనుకూలంగానే మాట్లాడుతుంది కాబట్టి అది ఒక మధురమైన మత్తులా పనిచేస్తుంది. దీనివల్ల నిజ జీవితంలో ఉండే ఘర్షణలను తట్టుకునే శక్తి తగ్గిపోతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇరవై ఏళ్ల క్రితం వరకు చుట్టాలు ఇచ్చే సలహాలు ఇప్పుడు అల్గారిథమ్స్ ఇస్తున్నాయి.

కృత్రిమ మేధ పరిమితులు: వ్యక్తిగత కౌన్సెలింగ్ ఇచ్చే వైద్యులు కూడా ఈ మార్పును గమనిస్తున్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా ఒక వ్యక్తితో పంచుకోవడానికి ఇష్టపడకుండా యంత్రాలతో పంచుకుంటున్నారు. కానీ యంత్రాలు కేవలం సమాచారాన్ని మాత్రమే ఇస్తాయి కానీ మన భావోద్వేగాల వెనుక ఉన్న లోతైన అర్థాన్ని గ్రహించలేవు. ఒకరిని ఒకరు తప్పుగా అర్థం చేసుకున్నప్పుడు యంత్రం ఆ తప్పును సరిదిద్దడానికి బదులు దాన్ని మరింత పెంచి పోషిస్తుంది. దీనివల్ల చిన్నపాటి గొడవలు కూడా పెద్దవిగా మారి విడాకుల వైపు దారితీస్తున్నాయి. న్యాయపరంగా చూస్తే ఇప్పటికీ భారతదేశంలో చాట్ బాట్ వల్ల విడాకులు తీసుకుంటున్నట్లు ఎక్కడా నమోదు కాలేదు. కానీ ఈ యంత్రాల మీద అతిగా ఆధారపడటం వల్ల భాగస్వామిని నిర్లక్ష్యం చేయడం లేదా మానసిక హింసకు గురి చేయడం వంటివి జరిగితే అవి విడాకులకు కారణం కావచ్చు. ఒక యంత్రం మనల్ని ఎలా ప్రతిబింబిస్తుందో మనం గ్రహించాలి. మనలోని లోపాలను అది ఎత్తి చూపదు కాబట్టి మనం ఎప్పుడూ సరైన మార్గంలోనే ఉన్నామని భ్రమ కలిగిస్తుంది. అందుకే సాంకేతికతను కేవలం సమాచారం కోసం వాడాలి తప్ప జీవిత నిర్ణయాల కోసం వాడకూడదు. మనుషుల మధ్య ఉండే అనుబంధం సహనం మరియు అవగాహన మీద ఆధారపడి ఉంటుంది. వీటిని యంత్రాలు ఎప్పటికీ భర్తీ చేయలేవు.

## తాండూరు మండలంలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



తాండూర్, ఏప్రిల్ 27 : మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. తాండూర్ ఐబీలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బ దత్తుమూర్తి, మండలంలోని పలు గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు, తెలంగాణ సాధన రథసారథి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో పాటు, గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో సబ్బండవర్గాల అభివృద్ధి కోసం కేసీఆర్ కృషి చేశారని అన్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ సర్కార్ అధికారంలోకి రానుందని తెలిపారు. అనంతరం మిఠాయిలు, పండ్లు పంచి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శేషాచలం అడవుల్లో భారీ అగ్నిప్రమాదం..

### అదుపులోకి తెచ్చిన అధికారులు



తిరుపతి: పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి సమీపంలోని శేషాచలం అటవీ ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. జీవకోన అటవీ రేంజ్‌లోని మొండోడికోన ప్రాంతంలో మంటలు చెలరేగాయి. అవి ఉధృతంగా మారి, నగరం నుంచి కూడా దట్టమైన పొగ, అగ్నికీలలు కనిపించడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే అటవీ శాఖ, టీటీడీ, అగ్నిమాపక శాఖలకు చెందిన సుమారు 50 మంది సిబ్బంది రంగంలోకి దిగారు. ఫైర్ లైన్లు ఏర్పాటు చేసి, ఫైర్ బీటర్లతో మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు. ఈ ప్రమాదంలో సుమారు 2 కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం కాలిపోయిందని, విలువైన వృక్షసంపద, వనమూలికలు అగ్నికి ఆహుతయ్యాయని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. మంటల ధాటికి వన్యప్రాణులు భయంతో పరుగులు తీశాయి. ప్రమాదానికి కచ్చితమైన కారణాలపై జిల్లా అటవీ అధికారి వి.సాయిబాబా ఆధ్వర్యంలో విచారణ జరుగుతోంది. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఎండిపోయిన గడ్డి అంటుకుందా?, లేక ఎవరైనా ఆకతాయిలు నిప్పు పెట్టారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. పరిస్థితి అదుపులోకి వచ్చిందని డీఎఫ్‌వో తెలిపారు. ఎర్రచందనం గిడ్డంగులు సమీపంలో ఉండటంతో ఆ ప్రాంతానికి మంటలు వ్యాపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్పష్టం చేశారు.

# పెన్షన్లకు దరఖాస్తులు చేసుకోండి...

## 28 కేటగిరిలలో ఫించన్లు

విజయవాడ,: ఏపీ ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ నుంచి కొత్తవారికి పింఛన్లు ఇవ్వాలని కసరత్తు చేస్తున్నారు. ముందుగా వితంతువులకు కొత్తగా పింఛన్లు మంజూరు చేయనున్నారు. మొత్తం 1.53 లక్షల మంది అర్హులని అంచనా వేస్తున్నారు. జూన్ నెలలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న సందర్భంగా కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నారు. వితంతువుల తర్వాత దివ్యాంగులకు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పింఛన్ల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం త్వరలోనే తీపికబురు చెప్పనుంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నవారికి ఊరట కల్పించేందుకు కసరత్తు చేస్తోంది. కొత్త పింఛన్ల మంజూరుకు సంబంధించి.. ముందుగా అర్హులైన వారికి వితంతు పింఛన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది జూన్ 12కు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతోంది. ఆ రోజు నుంచి వితంతు పింఛన్లు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో మొత్తం 1.53 లక్షలమంది వితంతు పింఛన్‌లకు అర్హులు ఉంటారని అంచనాలు ఉన్నాయి. వీరందరికి కొత్తగా పింఛన్లు నెలకు రూ.4 చొప్పున ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ 1.53 లక్షలమందికి పింఛన్ల కోసం నెలకు రూ.61 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు.

కూటమి ప్రభుత్వం ఇప్పటికే పింఛన్ తీసుకునే భర్త చనిపోతే.. వారి స్థానంలో భార్యకు స్పౌజ్ కేటగిరిలో పింఛన్ ఇస్తోంది. ఈ ప్రక్రియ ప్రతి నెలా కొనసాగుతోంది.. కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్న సంగతి తెలిసిందే. వెంటనే భార్య పేరు మీద ఆ తదుపరి నెల నుంచి రూ.4వేలు చొప్పున రుణం మంజూరు చేస్తోంది. ఇలా మొత్తం 2.30 లక్షలమందికి కొత్త పింఛన్లు మంజూరు చేశారు. అయితే 60 ఏళ్లలోపు మగవారికి పింఛన్లు రావు.. ఒకవేళ భర్త చనిపోతే భార్య వితంతు కింద పింఛన్ మంజూరు చేస్తారు. అందుకే వీరందరికి ముందుగా వితంతు కేటగిరీలో కొత్త పింఛన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. వితంతు కేటగిరిలో పింఛన్లు మంజూరు చేసిన తర్వాత అర్హులైన దివ్యాంగులకు కొత్త పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. దివ్యాంగుల కేటగిరిలో ఏకంగా లక్షమంది వరకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే దివ్యాంగుల కోటాలో ప్రస్తుతం 6.50 లక్షలమంది పింఛన్లు తీసుకుంటున్నారు. వీరిలో ఓ లక్షమంది వరకు అనర్హులు ఉన్నారు.. ఈ లక్షమంది అనర్హుల్ని ఎలా నిరోధించాలని కసరత్తు జరుగుతోంది. ఏపీ ప్రభుత్వం ప్రతి నెలా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలతో పాటుగా ఆరోగ్య పింఛన్లతో కలిపి 28 కేటగిరీల్లో పంపిణీ చేస్తోంది. కొత్త పింఛన్ల కోసం దాదాపు 10 లక్షలమంది వరకు దరఖాస్తు చేసుకునే ఛాన్స్ ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వీరికి పింఛన్లు ఇవ్వాలంటే నెలకు రూ.400 కోట్లు.. అదే ఏడాదికి అయితే రూ.4,800 కోట్లు ఖర్చవుతుందనే అంచనాలు ఉన్నాయి. మొత్తం మీద కూటమి ప్రభుత్వం కొత్త పింఛన్లకు సంబంధించి కసరత్తు మొదలుపెట్టింది. త్వరలోనే కొత్త పింఛన్ల అంశంపై పూర్తిస్థాయిలో క్లారిటీ వస్తుందని చెబుతున్నారు.. జూన్ నాటికి అర్హులకు అవకాశం దక్కుతుందని భావిస్తున్నారు.

వితంతవులు, దివ్యాంగులకు..: ఏపీలో పింఛన్ కోసం ఎదురుచూస్తున్న వారికి గుడ్ న్యూస్. జూన్ నుంచి కొత్త పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. కూటమి వచ్చిన తర్వాత కేవలం స్పౌజ్ పింఛన్లు మాత్రమే అందించింది. కానీ కొత్తగా వితంతు పింఛన్లు ఇంతవరకు అందించలేదు. దీంతో ముందుగా వితంతువులకు కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.53 లక్షల మంది వితంతు పింఛన్లకు అర్హులుగా తేలింది. కూటమి అధికారంలోకి వచ్చి జూన్ నాటికి రెండేళ్లు పూర్తవుతుంది.. ఆ సందర్భంగా వితంతు పింఛన్లు మంజూరుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వితంతువులకు పూర్తయిన తర్వాత దివ్యాంగులకు సైతం కొత్త పింఛన్లు మంజూరు చేసే అవకాశం ఉంది. క్రమేపి పురుషుల్లో కూడా కొత్తవారికి, ఓల్డ్ ఏజ్ పెన్షన్లు



అందించనుంది ప్రభుత్వం. ఈ ఏడాది జూన్ 12 నాటికి కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతుంది. ఆ రోజు నుంచి వితంతు పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మొత్తం 1.53 లక్షల మంది వితంతు పింఛన్లకు అర్హులు అని అంచనాలు ఉన్నాయి. వీరందరికీ పింఛన్లు మంజూరు చేయాలన్న ఆలోచనలో ఉంది ప్రభుత్వం. నాలుగు వేల రూపాయల చొప్పున వీరికి పింఛన్ మొత్తం అందనుంది. ఈ నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతినెల రూ.61 కోట్లు అదనపు భారం పడనుంది.. అయితే కొత్త పింఛన్ల మంజూరుకు సంబంధించి చంద్రబాబు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అందుకే ఇప్పుడు ముందుగా వితంతువులకు, తర్వాత దివ్యాంగులకు, చివరిగా ఓల్డ్ ఏజ్ వారికి పింఛన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ నిర్ణయం తీసుకుంది. భర్త చనిపోతే ఆ నెల నుంచి భార్యకు పింఛన్ వర్తింపజేశారు. ఇలా ఇప్పటివరకు 2.30 లక్షల మందికి కొత్త పింఛన్లు అందజేశారు. అయితే వితంతువులు లక్షలాదిమంది పింఛన్ల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. అందుకే వారికి ముందుగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. మరోవైపు దివ్యాంగులకు సైతం అందించేందుకు నిర్ణయించింది ప్రభుత్వం. దివ్యాంగుల కోటాలో ఏకంగా లక్ష మంది వరకు దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం 6.50 లక్షల మంది దివ్యాంగులు పింఛన్లు తీసుకుంటున్నారు. మొత్తానికైతే ఏపీలో కొత్త పింఛన్ల ప్రక్రియ అప్పుడే ప్రారంభం అయ్యింది.

## సీబీఎస్సీలో సైన్స్ బెటర్ మెంట్ కే ఎక్కువ




హైదరాబాద్, :మే 15 నుంచి21 వరకు జరగనున్న సీబీఎస్సీ సెకండ్ బోర్డు పరీక్షలుజరగనున్న సంగతి తెలిసిందే. ఈపరీక్షల కోసం మొత్తం 6,68,854 మంది రెగ్యులర్ విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో అత్యధికంగా 4.74లక్షల మంది విద్యార్థులు కేవలం సైన్స్ సబ్జెక్టులోనే మార్కుల ఇంప్రూవ్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సీబీఎస్సీ వెల్లడించింది. ఇక వీరిలో 5,25,655 మంది ఇంప్రూవ్‌మెంట్ కేటగిరీకి, 85,285 మంది కంపార్ట్‌మెంట్ కేటగిరీ కింద, 57,914 మంది కంపార్ట్‌మెంట్ ఽ ఇంప్రూవ్‌మెంట్ రెండు కేటగిరీల కింద దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో బాలురు 4,02,643 మంది, బాలికలు 2,66,209 మంది ఉన్నారు. కాగా 2026 నుంచి 10వ తరగతి బోర్డు పరీక్షల కోసం రెండు- ఎడిషన్ల విధానాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం విద్యార్థులందరూ తప్పనిసరిగా ప్రధాన పరీక్షలకు హాజరు కావల్సి ఉంటుంది. అయితే సెకండ్ బోర్డు పరీక్షలకు కంపార్ట్‌మెంట్ కేటగిరీ లో ఉన్నవారికి, మెరుగుదల కోరుకునే వారికి మాత్రమే అవకాశం ఉంటుంది. రెండు పరీక్షలలోనూ వచ్చిన అత్యుత్తమ మార్కులను బోర్డు జారీ చేసే మార్క్ షీట్-కమ్-సర్టిఫికేట్‌లో పరిగణనలోకి తీసుకుని విద్యార్థులకు అందిస్తారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) తెలిపిన ప్రకారం.. సెకండ్ బోర్డు పరీక్షలు 2026 మే 15వతేదీ నుండి ప్రారంభమై,2026 మే 21వతేదీ వరకు జరుగుతాయి. పరీక్షల తేదీల షెడ్యూల్‌ను ఇప్పటికే బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. విద్యార్థుల్లో పరీక్షల ఒత్తిడిని తగ్గించేందుకు సైన్స్, మ్యాథ్స్, సోషల్ సైన్స్, లాంగ్వేజెస్‌లలో ఏవైనా మూడు సబ్జెక్టుల్లో ఇంప్రూవ్‌మెంట్ రాసే అవకాశాన్ని బోర్డు కల్పించింది. ఇక రెండో విడత ఫలితాలు జూన్ నెలాఖరు నాటికి విడుదలవనున్నాయి.

### సివిల్ ఇంజనీరింగ్ లో ఆకుల విశాల్ కు పీహెచ్.డీ

పటాన్ చెరు (తెలంగాణ వాణి రిపోర్టర్) హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి ఆకుల విశాల్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సుస్థిర పదార్థంగా అల్ప కార్బన్ కాంక్రీటుపై ప్రయోగాత్మక పరిశోధనలు' చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శ నం వహిస్తున్న సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అఖిలేష్ చేపూరి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిని పర్యావరణ సుస్థిరతతో సమతుల్యం చేయాల్సిన అత్యవసర అవసరాన్ని ఈ అధ్యయనం తెలియజేస్తుందన్నారు. ఈ పరిశోధన ఫలితాలు మెరుగైన బలం, మన్నిక, పగుళ్లను తట్టుకునే సామర్థ్యం, అలాగే పర్యావరణ ప్రభావం తగ్గడం వంటి అంశాలను ప్రదర్శిస్తున్నాయన్నారు. కాంక్రీట్ నిర్మాణాల దీర్ఘాయువు, సుస్థిరతను పెంపొందించడానికి పర్యావరణ అనుకూల పదార్థాలు, జీవ ఆధారిత పద్ధతుల సామర్థ్యాన్ని ఈ అధ్యయనం హైలైట్ చేస్తోందని వివరించారు.

## రాజకీయాల్లోకి విజయసాయిరెడ్డి రీ ఎంట్రీ



హైదరాబాద్, : రాజకీయాల్లోకి రీఎంట్రీపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి క్లారిటీ ఇచ్చారు. మళ్లీ రాజకీయాల్లోకి వస్తానన్న విజయసాయిరెడ్డి.. జులైలో పొలిటికల్ రీఎంట్రీ ఉంటుందని తెలిపారు. అలాగే మీడియా రంగంలోకి కూడా వస్తానని మరోసారి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో మరో రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2024 ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పారన్న విజయసాయిరెడ్డి.. ఆ పార్టీ నేతలు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలన్నారు. ఇకనైనా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రత్యక్ష రాజకీయాలకు దూరమైనప్పటికీ.. రాజకీయ రంగాన్ని మాత్రం పూర్తిగా విడిచిపెట్టలేదు. రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన తర్వాత కొన్ని రోజుల పాటు సైలెంట్‌గా ఉన్న విజయసాయిరెడ్డి.. ఆ తర్వాత సోషల్ మీడియా ద్వారా వివిధ రాజకీయ అంశాలపై తన అభిప్రాయాలను పంచుకుంటూ వస్తున్నారు. ఈ క్రమంలోనే తన పొలిటికల్ రీఎంట్రీపై విజయసాయిరెడ్డి క్లారిటీ ఇచ్చారు. జులై నెలలో మళ్లీ రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించాల్సిన అవసరం ఉందని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. మీడియా రంగంలోకి కూడా ప్రవేశించనున్నట్లు విజయసాయిరెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ఇదే క్రమంలో వైసీపీపై విమర్శలు చేశారు విజయసాయిరెడ్డి. గత ఎన్నికల్లో ఓడించి.. వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పారన్న విజయసాయిరెడ్డి.. ఇప్పటికైనా ఆ పార్టీ నేతలు తమ పద్ధతి మార్చుకుని, ప్రజాసమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. మరోవైపు 2024 ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం తర్వాత పలువురు నేతలు ఆ పార్టీని వీడారు. ఈ క్రమంలోనే 2025 జనవరి నెలలో వైసీపీ పార్టీకి, రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేశారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని, తన పదవికి న్యాయం చేయలేక రాజీనామా చేస్తున్నట్లు అప్పట్లో విజయసాయిరెడ్డి ప్రకటించారు. విజయసాయిరెడ్డి రాజీనామాకు ఆ వెంటనే రాజ్యసభ ఛైర్మన్ ఆమోదం కూడా లభించింది. ఆ తర్వాత సోషల్ మీడియా ద్వారా వివిధ అంశాలపై స్పందిస్తూ వస్తున్న విజయసాయిరెడ్డి.. ఇటీవలే మీడియా రంగంలోకి ఎంట్రీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. త్వరలోనే తెలుగు, హిందీ, ఇంగ్లీషులో డిజిటల్ మీడియా ప్లాట్‌ఫామ్ ప్రారంభిస్తామని ఎక్స్ వేదికగా వెల్లడించారు. మధ్యతరగతి ప్రజలు, మహిళలు, యువత, రైతాంగం, కార్మికులకు సంబంధించిన సమస్యలను ప్రస్తావిస్తూ ప్రజా గొంతుకగా మారతామని పేర్కొన్నారు. ఏ పొలిటికల్ పార్టీకి అనుబంధంగా తాము పనిచేయమని.. డిజిటల్ ప్లాట్‌ఫామ్ ప్రారంభించిన తర్వాత తెలుగులో శాటిలైట్ ఛానెల్ కూడా తెస్తామని పేర్కొన్నారు. త్వరలోనే వీటి పేర్లు ప్రకటిస్తామంటూ విజయసాయిరెడ్డి ఇటీవల ట్వీట్ చేయటం ప్రాధాన్యం సంతరించుకుంది. విజయసాయిరెడ్డి. ఏపీ లిక్కర్ కేసులో విజయసాయిరెడ్డి నివాసంలో శుక్రవారం ఈడీ సోదాలు నిర్వహించింది. ఈ సోదాలలో ఏమీ లభించలేదని విజయసాయిరెడ్డి వెల్లడించారు. ఈ క్రమంలోనే రాజకీయ విషయాలపై మాట్లాడిన విజయసాయిరెడ్డి జూలైలో రాజకీయాల్లోకి మళ్లీ వస్తానని ప్రకటించారు. అలాగే ఏపీలో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించాల్సిన అవసరముందని వ్యాఖ్యానించటంతో విజయసాయిరెడ్డి కొత్త రాజకీయ పార్టీ పెడతారా అనే ఊహాగానాలు మొదలయ్యాయి.

## తాడిపత్రిలో దారుణం..
## బైక్ తాళం కోసం
# స్నేహితుడి హత్య!

**బైక్ తాళం విషయంలో మొదలైన గొడవ విషాదాంతం**
**రాళ్లతో కొట్టి స్నేహితుడిని చంపేసిన స్నేహితులు**
**నిందితులు గౌస్, కార్తీక్‌లను అదుపులోకి తీసుకున్న పోలీసులు**



తాడిపత్రి: అనంతపురం జిల్లా తాడిపత్రిలో స్నేహితుల మధ్య చెలరేగిన ఓ చిన్న వివాదం హత్యకు దారి తీసింది. బైక్ తాళం విషయంలో మొదలైన గొడవ, చివరకు ఓ యువకుడి ప్రాణాలను బలిగొంది. స్నేహితులే కాలయముళ్లై రాళ్లతో కొట్టి చంపిన ఈ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తాడిపత్రి పట్టణంలోని బంకమట్టి కాలనీకి చెందిన దూదేకుల అబ్దుల్లా, గౌస్, కార్తీక్‌లు స్నేహితులు. ఆదివారం రాత్రి అబ్దుల్లాకు చెందిన బైక్ తాళాన్ని స్నేహితులు కింద పడేశారు. ఈ విషయమై వారి మధ్య మాటామాటా పెరిగి తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో ఆవేశానికి లోనైన గౌస్, కార్తీక్‌లు.. పక్కనే ఉన్న పదునైన నాపరాళ్లతో అబ్దుల్లా తల, ఇతర భాగాలపై విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో తీవ్ర గాయాలపాలైన అబ్దుల్లా, అధిక రక్తస్రావంతో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. సమాచారం అందుకున్న తాడిపత్రి పట్టణ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హత్యకు పాల్పడిన గౌస్, కార్తీక్‌లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఈ ఘటనతో బంకమట్టి కాలనీలో విషాద ఛాయలు అలముకున్నాయి

# తెల్లాపూర్‌లో ఆకస్మిక గాలివాన

**ఎండ తీవ్రతకు కాస్త విరామం**



రామచంద్రపురం/ తెల్లాపూర్ (తెలంగాణ వాణి): రామచంద్రపురం మండలం పరిధిలోని తెల్లాపూర్ ప్రాంతంలో సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా గాలివాన కురిసింది. గత కొన్ని రోజులుగా తీవ్రంగా ఉన్న ఎండ వేడి నుంచి ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. మధ్యాహ్నం వరకు మండుతున్న ఎండతో ఇబ్బంది పడ్డ ప్రజలు, ఒక్కసారిగా వాతావరణం మారిపోవడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. చెట్ల కొమ్మలు కొంతమేర విరిగిపడగా, కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా అంతరాయం కలిగింది.

అయితే ఈ గాలివానతో ఉష్ణోగ్రతలు తగ్గి వాతావరణం చల్లబడింది. ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## వారానికి మించి పెండింగ్ ఉంచొద్దు

**ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత**
**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



కరీంనగర్ (తెలంగాణ వాణి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందువల్ల ప్రజావాణి దరఖాస్తులను వారానికి మించి పెండింగ్లో ఉంచొద్దని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించారు. 226 దరఖాస్తు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇప్పటికీ వారానికి మించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నీ పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తులు ఎక్కువ మొత్తంలో పెండింగ్లో ఉన్న పలు శాఖలను గుర్తించి వెంటనే క్లియర్ చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు సంబంధిత శాఖకు బదిలీ కావడంలో ఆలస్యమైనా ప్రజావాణి ఆన్లైన్లో దరఖాస్తులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తుపై తీసుకున్న చర్య గురించి అర్జీదారునికి తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సెంటిమెంట్ మళ్ళీ పురుడుపోసుకుంటుందా?




హైదరాబాద్, : తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక అంకం మొదలైంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన సొంత రాజకీయ పార్టీని ప్రకటించారు. ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ వంటి మూడు బలమైన శక్తులు ఉన్న చోట.. నాలుగో శక్తి గా కవిత ఏ మేరకు రాణిస్తారనే అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. తెలంగాణలో ప్రస్తుతం త్రిముఖ పోటీ నెలకొంది. అధికారం కోల్పోయినా కేడర్ బలంగా ఉన్న బీఆర్ఎస్, అధికారంలో ఉన్న కాంగ్రెస్, పుంజుకుంటున్న బీజేపీ మధ్య రాజకీయ యుద్ధం నడుస్తోంది. ఈ దశలో కవిత కొత్త పార్టీని ప్రకటించడం సాహసోపేతమైన నిర్ణయంగానే కనిపిస్తోంది. అయితే, తెలంగాణ రాజకీయాల్లో స్పేస్ ఎప్పుడూ ఉంటుంది. ముఖ్యంగా సెంటిమెంట్, ప్రాంతీయ ఆకాంక్షలు బలంగా ఉన్న గడ్డపై, గొంతులేని వర్గాలకు, అసంతృప్త నేతలకు కవిత పార్టీ ఒక వేదికగా మారే అవకాశం ఉంది. ప్రత్యేకించి మహిళా సాధికారత, తెలంగాణ సంస్కృతిని అజెండాగా మార్చుకుంటే కొంత మేర ఓటు బ్యాంకును ఆకర్షించవచ్చు.కవిత నిర్ణయం అన్నిటికంటే ఎక్కువగా బీఆర్ఎస్ పార్టీనే ప్రభావితం చేయనుంది. కేసీఆర్ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న నేతలు లేదా పార్టీలో ప్రాధాన్యత దక్కని సెకండ్ లైన్ లీడర్లు కవిత వైపు చూసే అవకాశం ఉంది. పార్టీ పేరులో తెలంగాణ ఉంటుంది. ఇది బీఆర్ఎస్ ఓటు బ్యాంకును చీల్చితే, అది పరోక్షంగా కాంగ్రెస్, బీజేపీకి లాభంచేకూర్చవచ్చు. తండ్రి పార్టీ నుంచి సస్పెండ్ అయిన తర్వాత ఆమె తీసుకుంటున్న ఈ అడుగు, తెలంగాణలో ఒక కొత్త రాజకీయ సంస్కృతికి నాంది పలక వచ్చు. కవిత తన తాజా వ్యాఖ్యల్లో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని పదేపదే ప్రస్తావిస్తున్నారు. తెలంగాణలో జనాభా పరంగా పెద్ద సంఖ్యలో ఉన్న బీసీ సామాజిక వర్గాలను తన వైపు తిప్పుకోవడం ద్వారా బలమైన పునాది వేయాలని ఆమె వ్యూహంగా కనిపిస్తోంది. కాంగ్రెస్, బీజేపీలు కూడా బీసీ మంత్రాన్ని జపిస్తున్న తరుణంలో, కవిత తెలంగాణ బిడ్డ గా వారి ఆకాంక్షలను ఏ మేరకు నెరవేరుస్తారనేది కీలకం. ఆమె పార్టీలో చేరబోతున్న మేధావులు, ఉద్యమకారుల జాబితాను బట్టి ఈ పార్టీ గమ్యం దిశానిర్దేశం అవుతుంది.తెలంగాణ జాగృతి ద్వారా దశాబ్ద కాలంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కవితకు క్షేత్రస్థాయిలో ఒక నెట్‌వర్క్ ఉంది. ఉద్యమ సమయంలో పనిచేసిన వారు, ప్రస్తుతం రాజకీయంగా అవకాశాలు లేని వారు ఆమె వెంట నడిచే అవకాశం ఉంది. ఒకవేళ ఆమె బలమైన అభ్యర్థులను నిలబెట్టి, ఒక పది నుంచి పదిహేను శాతం ఓట్లు సాధించగలిగితే.. రాష్ట్రంలో ఏ పార్టీ అయినా ప్రభుత్వ ఏర్పాటుకు ఆమె మద్దతు కోరాల్సిన పరిస్థితి వస్తుంది. అంటే కింగ్ మేకర్ గా ఎదిగే అవకాశం ఆమెకు ఉంటుంది తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు త్రిముఖ పోటీ నుంచి చతుర్ముఖ పోటీ వైపు మళ్లుతున్నాయి. ఈ మార్పు తెలంగాణ ఓటరు నాడిని ఎలా మారుస్తుందో వేచి చూడాలి. ముఖ్యంగా మహిళా నేత నేతృత్వంలో వస్తున్న మొదటి ప్రాంతీయ పార్టీగా ఇది ఏ మేరకు సక్సెస్ అవుతుందో త్వరలోనే క్లారిటీ వస్తుంది.

టార్గెట్ క్లియర్: సాధారణంగా కొత్త పార్టీలు అధికార పార్టీని విమర్శించడం ద్వారా ఉనికిని చాటుకుంటాయి. కానీ కవిత మాత్రం అధికార కాంగ్రెస్‌ను , దూకుడుగా ఉన్న బీజేపీని కాకుండా, బీఆర్ఎస్ మీదనే ఎక్కువ దృష్టి సారించారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు సిద్ధాంతపరంగా ఆమె వైపు వచ్చే అవకాశం లేదని, అలాగే బీజేపీ హిందుత్వ ఓటు బ్యాంకు తనదరి చేరదని ఆమెకు బాగా తెలుసు.అందుకే, గత పదేళ్లుగా బీఆర్ఎస్ వెన్నంటి ఉన్న సంప్రదాయ ఓటు బ్యాంకును, ఆ పార్టీ పట్ల అసంతృప్తిగా ఉన్న శ్రేణులను తన వైపు తిప్పుకోవడమే ఆమె సింగిల్ పాయింట్ అజెండాగా కనిపిస్తోంది.బీఆర్ఎస్ పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో కవిత ఎంట్రీ ఆ పార్టీకి పెనుగండంగా మారేలా ఉంది. బీఆర్ఎస్ వైఫల్యాలను, ముఖ్యంగా మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు జరిగిన అన్యాయాన్ని ఆమె పదే పదే ప్రస్తావిస్తుండటం యాధృచ్ఛికం కాదు. రేజరగబోయే ఆవిర్భావ సభలో కూడా ఆమె ప్రసంగం బీఆర్ఎస్ అధినాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకునే సాగే అవకాశం ఉంది. తండ్రి చాటు బిడ్డగా కాకుండా, తెలంగాణ ఆకాంక్షలను మోసే స్వతంత్ర గళంగా తనను తాను ఆవిష్కరించుకోవడం ద్వారా బీఆర్ఎస్ క్యాడర్‌లో చీలిక తీసుకురావడమే ఆమె అసలు ప్లాన్. రాజకీయాల్లో కేవలం సెంటిమెంట్‌తోనే ఓట్లు పడవని గుర్తించిన కవిత, క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ బలహీనపడిన చోట తన పట్టును పెంచుకోవాలని చూస్తున్నారు. బీఆర్ఎస్ ఓటు బ్యాంకు చెల్లాచెదురైతే, అది కాంగ్రెస్‌కో లేదా బీజేపీకో వెళ్లకుండా తన కొత్త పార్టీ ఒక షెల్టర్ లాగా ఉపయోగపడాలని ఆమె ఆశిస్తున్నారు. ఈ వ్యూహం గనుక పారితే, బీఆర్ఎస్ ఉనికికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ఒక రకంగా చెప్పాలంటే, బీఆర్ఎస్ పునాదుల మీదనే తన రాజకీయ సౌధాన్ని నిర్మించుకోవాలని కవిత గట్టి నిర్ణయానికి వచ్చారు.

రాజకీయాల్లో బంధుత్వాలు ఉండవు.. కేవలం బాధ్యతలే ఉంటాయి అనే సంకేతాన్ని కవిత ఇప్పటికే ఇచ్చారు. కేసీఆర్ అనుసరించిన కొన్ని విధానాలను ఆమె బహిరంగంగానే తప్పుపట్టడం ద్వారా, తాను బీఆర్ఎస్ బి–టీమ్ కాదనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. ఆవిర్భావ సభ తర్వాత ఆమె చేపట్టబోయే కార్యక్రమాలు కూడా బీఆర్ఎస్ కంచుకోటలుగా ఉన్న జిల్లాల్లోనే ఎక్కువగా ఉండేలా ప్లాన్ చేశారు. ఇది కచ్చితంగా గులాబీ దళానికి ఒక హెచ్చరిక లాంటిదే. కవిత రాజకీయ చదరంగంలో తొలి పావును అత్యంత తెలివిగా కదిపారు. ప్రత్యర్థులైన కాంగ్రెస్, బీజేపీలను వదిలేసి, తన సొంత ఇంటి ఓటు బ్యాంకుపైనే ఆమె యుద్ధం ప్రకటించడం తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు దారితీస్తోంది. రేపటి సభలో ఆమె ప్రకటించబోయే పార్టీ పేరు, విధివిధానాలు బీఆర్ఎస్ భవిష్యత్తును ఏ మేరకు ప్రభావితం చేస్తాయోనన్న ఆందోళన ఇప్పుడు ఆ పార్టీ వర్గాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. కవిత కొత్త ప్రయోగం' విజయవంతమైతే, తెలంగాణలో బీఆర్ఎస్ తన ఉనికిని కాపాడుకోవడం అత్యంత కష్టతరంగా మారవచ్చు.

## వరి ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలి



చిగురుమామిడి (తెలంగాణ వాణి) దాదాపు పది రోజుల క్రితం కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన ఐకేపీ సెంటర్లు ఫోటోలకే పరిమితమై ఎర్రటి ఎండలో రైతులు వడ్లను ఆర పెడుతు ఇబ్బంది పడుతున్నారని, రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు ఇంకా నష్టపోయే అవకాశం ఉంది. ఈ ఆలస్యానికి కారణం ఏమిటని సెంటర్ నిర్వాహకులను అడగగా ట్రాక్టర్ లకు జీపీఎస్ అమర్చి ఆన్లైన్ చేస్తేనే అలాట్ మెంట్ వస్తుందని చెబుతున్నారన్నారు. ఈ విషయంపై అధికారులకే స్పష్టమైన అవగాహన లేదు కాబట్టి స్థానిక ఎంఎల్ఏ , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించే విందగా చర్యలు తీసుకోవాలని లేదంటే రైతులతో కలిసి భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, గునుకుల పల్లె సర్పంచ్ గునుకుల మధుసూదన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బుధ్ధర్తి మహేందర్, పడాల శ్రీనివాస్ సాగర్, తుళైల వెంకటేష్ , గొల్లపల్లి సదాచారి , ధొంత కర్ణకర్, సంధవేని రాకేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామమంతా పండగ.. దళితవాడలో మురుగు కంపు

మానకొండూరు : ఊటూరు గ్రామమంతా పండగ వెలుగులు.. కానీ ఆ దళితవాడలో మాత్రం మురుగు నీటి కంపు కొడుతోంది. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం ఊటూర్ గ్రామంలోని 11వ వార్డులో పేరుకుపోయిన మురుగు నీటి వల్ల దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. గ్రామపంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్నా పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పట్టించుకోకపోవడంతో కాలనీకి చెందిన కల్వల మహేందర్ అనే యువకుడు మురుగులోకి దిగి, స్వయంగా డ్రైనేజీలోని చెత్తను, పూడికను తొలగించి తన నిరసనను చాటాడు.

“మేమే మా డ్రైనేజీలు క్లీన్ చేసుకుంటే, ఇక పంచాయతీ అధికారులు ఎందుకు ? బాధ్యత మరిచిన పాలకవర్గం మా ప్రాణాలతో చెలగాటం ఆడుతోంది'' అంటూ కాలనీ వాసులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శి స్పందించి, తక్షణమే సిబ్బందిని పంపించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# భూముల విలువల సవరణ



హైదరాబాద్, : తెలంగాణలో భూముల మార్కెట్ విలువలను మే మొదటి వారం నుంచి సవరించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రుల ఉపసంఘం దీనిపై అధికారులకు దిశానిర్దేశం చేసింది. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య చైనా తరహా పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు సానుకూలత వ్యక్తం చేయడంతో పాటు 'హిల్ట్' విధానం ద్వారా పారదర్శక పద్ధతిలో భూ వినియోగ మార్పిడి చేపడతామని స్పష్టం చేసింది. పారిశ్రామికవేత్తల సూచనల మేరకు రాయితీలు, కొత్త జోన్ల కేటాయింపుపై ప్రభుత్వం దృష్టి సారించింది.తెలంగాణలో ఆదాయ వనరుల పెంపుదల, పారిశ్రామిక అభివృద్ధిపై ప్రభుత్వం దూకుడు పెంచింది. మే మొదటి వారం నుంచి సవరించిన భూముల మార్కెట్ విలువలను అమలులోకి తీసుకురావాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను 'ఆదాయ వనరుల సమీకరణ మంత్రివర్గ ఉపసంఘం' ఆదేశించింది. శుక్రవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులతో పాటు పారిశ్రామిక ఎస్టేట్ల ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తూనే.. భూ విలువల సవరణ ద్వారా ఖజానాకు అదనపు ఆదాయాన్ని చేకూర్చడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశ్యంగా ప్రభుత్వం చెబుతోంది. పారిశ్రామిక రంగానికి సంబంధించి అనేక వినూత్న ప్రతిపాదనలు చర్చకు వచ్చాయి. ముఖ్యంగా హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ఉన్న ప్రాంతాలను చైనా తరహాలో ప్రత్యేక పారిశ్రామిక పార్కులుగా అభివృద్ధి చేయాలని పారిశ్రామికవేత్తలు కోరగా.. ప్రభుత్వం దానికి సానుకూలత వ్యక్తం చేసింది. హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ విధానాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా ఎటువంటి నగదు బదిలీలకు తావులేకుండా అమలు చేస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. పరిశ్రమల వల్ల కాలుష్యం ఉండకూడదని అదే సమయంలో అవి లాభసాటిగా నడవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.అయితే హిల్ట్ పాలసీపై రాజకీయంగా తలెత్తుతున్న కొన్ని విమర్శలను పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు కొట్టిపారేశారు. చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ విధానం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయని కొందరు నేతలు భయపెట్టే ప్రయత్నం చేశారని కానీ పారదర్శకమైన ఈ విధానంలో ఎవరికీ అనుమానాలు అవసరం లేదని తాము భావిస్తున్నట్లు తెలిపారు. భూ వినియోగ మార్పిడి ఛార్జీలను రోడ్డు విస్తీర్ణాన్ని బట్టి 30 శాతం నుంచి 50 శాతం వరకు నిర్ణయించారని అయితే వీటిని స్వల్పంగా తగ్గించాలని పారిశ్రామికవేత్తలు విజ్ఞప్తి చేశారు. రాయితీలు ఇవ్వకపోయినా సరే పరిశ్రమల స్థాపనకు తగినంత భూమిని కేటాయించాలని వారు కోరారు.మరోవైపు, రాష్ట్రంలోని అన్ని శాఖల పరిధిలో ఉన్న భూముల వివరాలను సమగ్రంగా సేకరించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ఖాళీగా ఉన్న భూములు, ఆక్రమణకు గురైన ప్రాంతాలు, ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న స్థలాల డేటాను సిద్ధం చేయాలని సూచించారు. అన్ డెవలప్డ్ ల్యాండ్ పాలసీ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేటు భాగస్వామ్యంతో పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నిర్ణయాలు రాష్ట్రంలో పారిశ్రామిక రూపురేఖలను మార్చడమే కాకుండా.. పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను సృష్టించే అవకాశం ఉంది.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




మేడ్చల్ (తెలంగాణ వాణి): తెలంగాణ రాజకీయ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక మైలురాయి ఏర్పరచుకున్న ప్రాంతీయ పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి. ఒక రాజకీయ పార్టీ రాష్ట్ర ఏర్పాటుకై పోరాడిన పార్టీ కల్వకుంట్ల చంద్రశేఖర్ టిఆర్ఎస్ పార్టీ వరుసగా రెండుసార్లు తెలంగాణ ప్రజల మద్దతు పొందిన పార్టీ నేడు 26వ వార్షికోత్సవ సందర్భంగా పార్టీ అధ్యక్షులు కెసిఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్రమంతటా పార్టీ నేతలు జెండా పండగ జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎస్ రావు నగర్ డివిజన్లో రాధిక కూడలి వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బండారి నీలం రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, సింగిరెడ్డి శిరీష, సోమశేఖర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు కాసమైపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమార స్వామి, బేతాళ బాలరాజు, షేర్ మణమ్మ, మురళి పంతులు, ఎస్ ఎ రహీమ్, రమేష్ చారి, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు జన్మదిన వేడుకలు

### రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమే జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరెడ్డి



కొత్తగూడెం (తెలంగాణ వాణి) లక్ష్మీదేవిపల్లి మండలంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి రథసారథి రామచంద్రరావు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేస్తు నిరంతరం ప్రజాక్షేత్రంలోనే ఉంటూ, పార్టీ పటిష్టతకై అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రంలో పార్టీకి ఆదరణ పెరిగిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపికి వచ్చిన ఓటింగ్ శాతమే అందుకు నిదర్శనమన్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా రామచంద్రరావు బాధ్యతలు చేపట్టిన అనంతరం జరిగిన ఎన్నికల సందర్భంలో పార్టీకి పెరిగిన ఓటింగ్ శుభ పరిణామం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న కాలంలో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చే విధంగా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాటోత్ వెంకన్న, బలగం శ్రీధర్, నరేంద్రబాబు, భూక్య రవినాయక్, సలీం, రాకేష్, మురళి, ఎల్.రమేష్, బాలరాజు, రవీందర్, సుధాకర్, హైట్ శ్రీనివాస్, నవీన్, మహిళా నాయకురాలు సముద్రాల గాయత్రి, కవిత, కళావతి బిజెపి పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ఉన్నా తెలంగాణ రాష్ట్రం సాధించిన పార్టీ బిఆర్ఎస్

### కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి



తెలంగాణ వాణి (ఉమ్మడి వరంగల్ బ్యూరో) భారత రాష్ట్ర సమితి పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాల సముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి అనంతరం పార్టీ జెండాను మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో కుట్రలు కుతంత్రాలను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరినీ ఏకం చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ఉన్నా తెలంగాణ రాష్ట్రం సాధించిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీలో ఉండడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మబలి దానాలు అయితే ఈరోజు సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల బలిదానం అవుతుందని స్వరాష్ట్ర పాలనలో కాకుండా సమైక్య పాలనలో ఉన్నట్టు రేవంత్ రెడ్డి పాలన ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు నాయకులకు కార్యకర్తలకు అభిమానులు అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎల్లారెడ్డిలో ఘనంగా బారాసా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



ఎల్లారెడ్డి (తెలంగాణ వాణి ప్రతినిధి) భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఫామ్ వద్ద పార్టీ జెండాను పట్టణ అధ్యక్షులు ఆదిమూలం సతీష్ కుమార్ ఎగరవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆవిర్భవించిన ఉద్యమ పార్టీ బారసా అని, తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని చివరగా తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న ఘనత బారాస పార్టీకి దక్కిందన్నారు. గత పది సంవత్సరాలలో తెలంగాణను దేశంలోని అగ్రరాష్ట్రంగా పేరు తెచ్చుకున్నామని ఇప్పుడు పాలకుల నిర్లక్ష్యం వలన అడుగడుగున తెలంగాణ రాష్ట్రం వెనుకబడిందని ఆయన అన్నారు కెసిఆర్ నిరంతరం శ్రమించి సబ్బండ వర్గాలను ఏకం చేసి విద్యార్థి సంఘాలతో కుల సంఘాలతో మమేకమై రాష్ట్ర సాధన కోసం అందర్నీ కలుపుకొని అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రాన్ని దక్కించుకున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సొసైటీ మాజీ అధ్యక్షులు ఏగుల నర్సింలు, ఎల్లారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మిశివనంది, శ్రవణ్, అమీర్, దేవదాస్, ఎరుకల సాయిలు, రఫిక్, రవి, నాగం రాజయ్య, అరవింద్ గౌడ్, నాగరాజ్, అన్నం శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు



# సోయాబీన్ దిగుబడిలో గ్యాప్..

## రైతు ఆదాయానికి ముప్పు.. శాస్త్రీయ సాగుతోనే లాభాల పెరుగుదల పరిశోధనాధ్యయనంలో వెల్లడి...

ఉత్తర తెలంగాణలో సోయాబీన్ సాగులో గణనీయమైన దిగుబడి వ్యత్యాసాలు బయటపడటం రైతు ఆర్థిక స్థితిపై ఆందోళన కలిగిస్తోంది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని వ్యవసాయ పరిశోధనా కేంద్రం గతంలో నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, శాస్త్రీయ పద్ధతులు పాటించే ప్రోగ్రెసివ్ రైతులు మరియు సాధారణ రైతుల మధ్య ఉత్పత్తి, ఆదాయంలో స్పష్టమైన తేడా ఉన్నట్లు వెల్లడైంది.

సోయాబీన్ (Glycine max) ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం పొందిన నూనె గింజ పంట. అధిక ప్రోటీన్, మట్టిలో నత్రజని స్థిరీకరణ లక్షణాలు, పరిశ్రమల్లో విస్తృత వినియోగం దీని ప్రత్యేకత. భారతదేశంలో ఖరీఫ్ పంటలలో ముఖ్య స్థానం సంపాదించినప్పటికీ, ఉత్పాదకత మాత్రం అంతర్జాతీయ స్థాయికి చేరుకోలేకపోతోంది.

ఉత్తర తెలంగాణలో అనుకూల వాతావరణం ఉన్నప్పటికీ, పరిశోధనా స్థాయి దిగుబడులు మరియు రైతుల వాస్తవ దిగుబడుల మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. అధ్యయనం ప్రకారం పరిశోధనా కేంద్రంలో ఎకరానికి సగటు 10 క్వింటాళ్ల దిగుబడి నమోదవుతుండగా, ప్రోగ్రెసివ్ రైతులు 8.17 క్వింటాళ్లు, సాధారణ రైతులు కేవలం 6.20 క్వింటాళ్లు మాత్రమే సాధిస్తున్నారు. ఈ వ్యత్యాసం రైతుల ఆదాయంపై నేరుగా ప్రభావం చూపుతోంది.

ఆర్థిక పరంగా కూడా ఈ తేడా స్పష్టంగా కనిపిస్తోంది. ప్రోగ్రెసివ్ రైతులు ఎకరానికి సగటున సుమార్ 30 వేల రూపాయల వరకూ ఖర్చు పెట్టి అధిక దిగుబడి సాధిస్తుండగా, సాధారణ రైతులు తక్కువ ఖర్చుతో సాగు చేసినా లాభాలు పరిమితంగా ఉన్నట్లు తెలియవచ్చింది. సాధారణ రైతులకు ఎకరానికి సగటు లాభం రెండు వేల రూపాయల లోపే ఉండగా, ప్రోగ్రెసివ్ రైతులు దానికి నాలుగు రెట్లు అధికంగా సంపాదిస్తున్నారని తెలిసింది. లాభం, ఖరీదుల నిష్పత్తి కూడా ప్రోగ్రెసివ్ రైతుల వద్ద 1.33గా ఉండగా, సాధారణ రైతుల వద్ద అది 1.06కి పరిమితమవుతోందని అధ్యయనంలో తెలిసింది. అంటే శాస్త్రీయ సాగు పద్ధతులు లాభాలను గణనీయంగా పెంచుతున్నాయని స్పష్టమవుతోంది. ఈ అధ్యయనం మూడు రకాల దిగుబడి గ్యాప్‌లను గుర్తించింది. పరిశోధన, ప్రోగ్రెసివ్ రైతుల మధ్య గ్యాప్ 1.83 క్వింటాళ్లు కాగా, పరిశోధన, సాధారణ రైతుల మధ్య గ్యాప్ 3.80 క్వింటాళ్లు ఉంది. ప్రోగ్రెసివ్, సాధారణ రైతుల మధ్య గ్యాప్ 1.97 క్వింటాళ్లు. ముఖ్యంగా రెండో గ్యాప్ ఎక్కువగా ఉండటం, రైతుల వద్ద ఉన్న ఉత్పత్తి అవకాశాలను పూర్తిగా వినియోగించకపోవడాన్ని సూచిస్తోందని పేర్కొన్నారు.

ఖర్చు నిర్మాణాన్ని పరిశీలిస్తే భూమి అద్దె విలువ ప్రధానంగా 34--35 శాతం వరకు ఉంటుండగా. కార్మిక వ్యయం సుమారు 18 శాతం, యంత్ర వినియోగం 16--18 శాతం, విత్తనాల ఖర్చు 11 శాతం ఉంటుంది. అయితే ప్రోగ్రెసివ్ రైతులు నాణ్యమైన విత్తనాలు, సమయానుకూల ఎరువులు, పురుగు మందులు వాడటం వల్ల అధిక దిగుబడిని సాధిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం సమస్య అధిక ఖర్చులో లేదు. శాస్త్రీయ పద్ధతుల అమలులో లోపమే ప్రధాన కారణం. సరైన విత్తనాల ఎంపిక, సమయానుకూల సాగు, ఎరువుల సమతుల వినియోగం, పురుగు నియంత్రణ, మార్కెట్ అనుసంధానం వంటి అంశాలు పాటిస్తే దిగుబడిని గణనీయంగా పెంచవచ్చునని నిపుణుల అభిప్రాయం.

ఈ నేపథ్యంలో ఉత్తర తెలంగాణలో సోయాబీన్ సాగును లాభదాయకంగా మార్చాలంటే ప్రభుత్వం, వ్యవసాయ శాఖలు మరింత చొరవ చూపాల్సిన అవసరం ఉంది. రైతులకు శిక్షణ, వ్యవసాయ విస్తరణ సేవల బలోపేతం, నాణ్యమైన విత్తనాల సరఫరా, ఆధునిక సాంకేతికతల అందుబాటు వంటి విషయాలు చాలా కీలకం. మొత్తంగా చూస్తే, సోయాబీన్ సాగులో ఉన్న దిగుబడి గ్యాప్ రైతుల ఆదాయానికి పెద్ద ముప్పుగా మారుతోంది. అయితే ఇదే సమయంలో ఇది ఒక అవకాశంగా కూడా చూడవచ్చు. శాస్త్రీయ సాగు పద్ధతులను విస్తృతంగా అమలు చేస్తే రైతుల ఆదాయం గణనీయంగా పెరగడమే కాకుండా, ప్రాంతీయ వ్యవసాయ అభివృద్ధికి కూడా బాటలు పడతాయి.

**ఉదయ్ కుమార్. జి**
DAE, BA, BCJ, MCJ, LLB, MPhil., PhD
సీనియర్ జర్నలిస్టు
ఫోన్ నెంబర్ 8367603197

# ఎరువుల దుకాణాల బంద్ విజయవంతం

### డీలర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి
### ది తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు



తెలంగాణ వాణి (ఉమ్మడి వరంగల్ బ్యూరో) : డీలర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా సోమవారం ఎరువులు, పెస్టిసైడ్స్, విత్తనాల దుకాణాలు బంద్ నిర్వహించారు. జాతీయ అసోసియేషన్ పిలుపు మేరకు ఈ ఆందోళన చేపట్టినట్లు ది తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. వరంగల్ జిల్లా అసోసియేషన్ భవనంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎరువుల కంపెనీలు అన్ని ఫ్రాయిట్ ఆన్ లొకేషన్ (ఎఫ్ఓఎల్) విధానం అమలు పరిచి అలాగే యూరియా, కాంప్లెక్స్ ఎరువులపై లింక్ ప్రొడక్ట్స్ ను అంటగట్టి, బలవంతపు విక్రయం, హెచ్‌టి బీటీ కాటన్, ఎక్స్‌పైరీ స్టాక్స్ వంటి సమస్యలు డీలర్లను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. డీలర్‌ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈరోజు బంద్ నిర్వహించడంజరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ఎరువుల కంపెనీలు అన్నీ కూడా ఎఫ్ఓఎల్ ఇవ్వకుండా డీలర్లను మోసం చేస్తున్నాయన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విచ్చలవిడిగా లైసెన్స్ ఇవ్వకుండా చూడాలని, బినామీ పేర్లతో ఉన్నటువంటి లైసెన్స్ లు రద్దు చేయాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులపై అవగాహన పెంపొందించాలని, అవగాహన ఉన్నటువంటి వ్యక్తులకు అదే విధంగా కంపెనీలకు మాత్రమే లైసెన్స్ ఇవ్వాలనేటువంటిది తమ ప్రధానమైనటువంటి డిమాండ్ అన్నారు. డీలర్స్ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైల్వే రేక్ పాయింట్ కారణంగా సుదూర ప్రాంతాలకు సరుకు రవాణా చేయాల్సి రావడంతో ట్రాన్స్పోర్ట్ చార్జీలు పెరిగి డీలర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మార్క్‌ఫెడ్‌కు ఎఫ్ఓఎల్ సౌకర్యం ఉన్నప్పటికీ డీలర్లకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డీలర్లకు లింక్ ప్రొడక్ట్స్ బలవంతంగా మోపుతున్న కంపెనీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉపయోగపడని విత్తనాలు, మందుల విషయంలో డీలర్లపై కాకుండా తయారీ సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లోకి హెచ్‌టి బీటీ విత్తనాలు చేరకుండా, ఉత్పత్తి కేంద్రాల వద్ద ప్రభుత్వం పోలీసులతో కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని సూచించారు. రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో రాష్ట్ర సీఎం, వ్యవసాయశాఖ మంత్రిని కలిసి డీలర్ల సమస్యలపై వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నటువంటి డీలర్లను అభినం దించాల్సింది పోయి కంపెనీలు కర్కషంగా వ్యవహరిస్తున్నాయన్నారు. మార్కుఫెడ్ లో 60 శాతం ప్రభుత్వం, 40శాతం ప్రైవేటు డీలర్స్ కు ఇవ్వడం జరుగుతుంది. 60 శాతం వాటికి లింకులు ఎటువంటివి ఇవ్వడం అవసరం లేదు, కానీ ప్రైవేటు అనగా డీలర్స్ కి ఇచ్చేటువంటి 40 శాతం వాటికి మాత్రం లింకుల పేరుతో డీలర్స్ ను అయోమాయానికి గురి చేయడము డీలర్స్ ను నష్టపరిచే విధంగా అనేక ఇబ్బందులకు గురకావడం జరుగుతుందన్నారు. దీనిపైన ప్రభుత్వం వెంటనే స్పందించి,స్పష్టమైన సమాచారం సేకరించి కంపెనీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ రంగ ఎఫ్ఓఎల్ లకు ఎటువంటి అభ్యంతరం లేదు కానీ ప్రైవేటుకు ఇచ్చేటువంటి వాటిలో ఈ కంపెనీలు అనేక విధాలుగా మోసం చేస్తున్నాయన్నారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను లైసెన్సు ఉన్నటువంటి కంపెనీలు ముఖ్యంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందినటువంటి కంపెనీలకు డీలర్స్ ద్వారా రైతులకు సప్లై చేస్తున్నాయి కానీ ప్రభుత్వం చట్టాలన్నీ కూడా ఏదైనా ఇబ్బంది కలిగినప్పుడు డీలర్స్ పైన మాత్రమే చర్యలు తీసుకోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. వీటి సరఫరా విషయంలో అసోసియేషన్ లో సభ్యత్వం ఉన్నవారికే అనుమతులు ఇవ్వాలని కోరారు. చట్టంలో ముఖ్యంగా మార్పులను తీసుకురావాలని,రైతులకు అనుసంధానంగా ఉన్నటువంటి డీలర్సును బాధ్యులను చేయవద్దన్నారు. సమావేశ అనంతరం డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రైతు సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు గౌరీశెట్టి నాగరాజు,పున్నమి రాజేందర్ రెడ్డి,గాయత్రి రాంచంద్ర రెడ్డి,గుర్రం మధు సుదన్ రావు, జిల్లా నాయకులు అమూల్య ప్రవీణ్,పరమేశ్వర్,హరిందర్, రాజేశ్వర్ రావు,రాజేంద్ర యాదవ్,యాదగిరి,జగన్, సంపత్ రెడ్డి,నారాయణ రెడ్డి, ఎలందర్ రెడ్డి,వెంకన్న,పైడి, ఆనందం తో పాటు అనేకమంది డీలర్ లు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### స్పెషల్ డిప్యూటీ కలెక్టర్



నిర్మల్, ఏప్రిల్: 27(తెలంగాణ వాణి ప్రతినిధి): ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ నాయక్వాడి జల కుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ జల కుమారి, జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మితో కలిసి పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిలువ నీడలేని సహకార బ్యాంక్

### "సుర్రు మంటున్న సూర్యుడు



చిగురుమామిడి ఏప్రిల్ 27 ( తెలంగాణ వాణి విలేఖరి ): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, చిగురుమామిడి మండల కేంద్రంలో, ఒకటి యూనియన్ బ్యాంక్, మరొకటి సహకార కేంద్ర బ్యాంక్, సహకార కేంద్ర బ్యాంక్ రైతుల బ్యాంక్ అని ఎక్కువగా అనుకుంటారు. అలాంటి బ్యాంకు ఎదుట చెట్ల నీడ లేకపోవడంతో, బ్యాంకుకు 20 నిమిషాల ముందు వచ్చే ఖాతాదారులను లోనికి రానివ్వక పోవడంతో, ఎండలోనే నిలిచి ఉండవలసి వస్తుందని పలువురు ఖాతాదారులు రైతులు ఆరోపిస్తున్నారు. ఉదయం 8 గంటలకే సుర్రుమని కాలుతున్న ఎండ కు, ప్రజలు అల్లాడుతున్న క్రమంలో అవసరత నిమిత్తం కేడీసీసీ బ్యాంకు కు,వచ్చేసరికి, ఉదయం 10:30 కానిదే బ్యాంకు లోనికి అనుమతి ఇవ్వని బ్యాంక్ అధికారులు, ఎండలు మండిపోవడంతో ఎక్కడ ఉండాలో తెలియక సతమతమవుతున్న ఖాతాదారులు, బ్యాంకు ప్రారంభమై 15 సంవత్సరాలు గడుస్తున్న, బ్యాంక్ ఎదుట ఒక్క చెట్టు కూడా పెచ్చక పోవడం విచిత్రంగా ఉందని, ఖాతాదారులు అనుకుంటున్నారు. చెట్లు,లేకపోవడంతో, ఎండలో ఉండవలసి వస్తుందని, బ్యాంకు సమయము కానిది, లోనికి వెళ్లిన ఖాతాదారులు, బ్యాంకు అధికారులు తమ తమ పనుల్లో నిమగ్నమై, డెబిట్, క్రెడిట్ లెక్కలు, చూసుకున్న తర్వాతే, ఖాతాదారులకు సేవలు అందిస్తారు. సమయము కానిదే ఖాతాదారుల లోనికి వస్తే, బ్యాంక్ అధికారుల,పనులకు భంగం కలిగిస్తున్నారని సమాచారం, ఉదయం 10:30 నిమిషములు కానిదే బ్యాంకు సేవలు అందుబాటులో ఉండవు, బ్యాంకు ఎదుట ఎండకు ఖాతాదారులు ఉండలేక, సమయం కానిదే బ్యాంకు లోపలికి ఖాతాదారులు చేరి ,పనికి భంగం కలిగిస్తున్నారని, బ్యాంకు అధికారుల ఆవేదన. బ్యాంకు ఎదుట చెట్లు పెంచితే, ఖాతాదారులు,సేద తీర్చుకుంటారని, సమయం అయిన తర్వాతనే బ్యాంకు లోనికి వెళ్తారని రైతులు, ఖాతాదారులు, ప్రజలు, అంటున్నారు. బ్యాంకు, సంబంధిత అధికారులు స్పందించి ,బ్యాంకు ఎదుట చెట్లను పెంచే విధంగా చూడాలని, ఖాతాదారులు ,రైతులు, ప్రజలు,విజ్ఞప్తి చేస్తున్నారు.




# సైలెంట్‌గా పెళ్లి పీటలెక్కిన మెహ్రీన్ పిర్జాదా..!



టాలీవుడ్ ప్రముఖ హీరోయిన్ మెహ్రీన్ పిర్జాదా జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. గత కొంతకాలంగా తన వ్యక్తిగత జీవితాన్ని గోప్యంగా ఉంచిన ఈ అందాల నటి, ఏప్రిల్ 26న అర్ష్ ఔలఖ్‌ను వివాహం చేసుకున్నట్లు స్వయంగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ వార్తతో పాటు ఆమె షేర్ చేసిన పెళ్లి ఫోటోలు ఒక్కసారిగా నెట్టింట వైరల్‌గా మారాయి. పెళ్లి ఫోటోలలో మెహ్రీన్ లేత గులాబీ రంగు వెడ్డింగ్ లెహంగాలో సంప్రదాయ ఆభరణాలు ధరించి ఎంతో అందంగా కనిపించారు. అదే రంగులో షేర్వాణీ ధరించిన వరుడు అర్ష్ ఔలఖ్‌తో కలిసి ఆమె ఎంతో ఆనందంగా, సంతోషంగా కనిపించడం అభిమానులను ఆకట్టుకుంటోంది. చిరునవ్వులు చిందిస్తున్న ఈ జంట ఫోటోలు సోషల్ మీడియాలో భారీగా షేర్ అవుతున్నాయి. తెలుగు సినీ పరిశ్రమలో 'ఎఫ్2', 'రాజా ది గ్రేట్' వంటి హిట్ సినిమాల ద్వారా మెహ్రీన్ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తన అందం, నటనతో ప్రేక్షకులను అలరించిన ఆమె తమిళం, హిందీ చిత్రాల్లో కూడా నటించి పాన్ ఇండియా స్థాయిలో అభిమానులను సంపాదించుకున్నారు. ఈ ప్రయాణంలో ఆమెకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ కూడా ఏర్పడింది. కెరీర్ పరంగా బిజీగా ఉన్న సమయంలోనే మెహ్రీన్ తన జీవిత భాగస్వామిగా అర్ష్ ఔలఖ్‌ను ఎంచుకోవడం విశేషంగా మారింది. తన సోషల్ మీడియా పోస్టులో ఏప్రిల్ 26 తేదీని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ఈ సంతోషకరమైన వార్తను అభిమానులతో పంచుకున్నారు. మెహ్రీన్ గతంలో నిశ్చితార్థం రద్దు చేసుకుని మానసికంగా కుంగిపోయిన విషయం తెలిసిందే. అలాంటి పరిస్థితుల నుంచి బయటపడి ఇప్పుడు కొత్త జీవితాన్ని ప్రారంభించడం ఆమె అభిమానుల్లో ఆనందాన్ని కలిగిస్తోంది.

సినీ ప్రముఖులు, అభిమానులు పెద్ద ఎత్తున ఈ జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. మొత్తానికి, మెహ్రీన్ పిర్జాదా పెళ్లి వార్త టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. కొత్త జీవితాన్ని ప్రారంభించిన ఈ జంట సంతోషంగా, ఆనందంగా జీవించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# విష్ణుప్రియతో పెళ్లి వార్తలను ఖండించిన జేడీ చక్రవర్తి

## ఆమె తన ప్రియ శిష్యురాలు మాత్రమేనని స్పష్టీకరణ



టాలీవుడ్ ప్రముఖ నటుడు జేడీ చక్రవర్తి, యాంకర్ విష్ణుప్రియ త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారంటూ గత కొంతకాలంగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై జేడీ చక్రవర్తి స్పందించారు. ఈ వార్తల్లో ఏమాత్రం నిజం లేదని, అవన్నీ కేవలం పుకార్లేనని ఆయన కొట్టిపారేశారు.

విష్ణుప్రియ తనకు కేవలం ఒక ప్రియ శిష్యురాలు మాత్రమేనని, తమ మధ్య అంతకు మించిన సంబంధం లేదని స్పష్టం చేశారు. తన తాజా చిత్రం 'గాయపడ్డ సింహం' ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "విష్ణుప్రియ నా శిష్యురాలు. ఆమె నాకు ఫోన్ చేసినప్పుడు 'గురువుగారు' అనే మాట్లాడుతుంది. అలాంటి అమ్మాయికి, నాకు ఎఫైర్ ఉందని ప్రచారం చేయడం కంటే దుర్మార్గం మరొకటి లేదు. మాది పవిత్రమైన గురుశిష్యుల బంధం" అని జేడీ చక్రవర్తి వివరించారు. దాదాపు మూడేళ్లుగా తాను విష్ణుప్రియను కలవలేదని కూడా ఆయన తెలిపారు. గతంలో ఓ టీవీ షోలో విష్ణుప్రియ మాట్లాడుతూ.. జేడీ చక్రవర్తి అంటే తనకు ఇష్టమని, ఆయన తల్లి అంగీకరిస్తే పెళ్లి చేసుకుంటానని సరదాగా వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలను పట్టుకొని సోషల్ మీడియాలో కొందరు తప్పుడు ప్రచారం మొదలుపెట్టారు. అయితే, ఆ తర్వాత విష్ణుప్రియ కూడా తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని, తన దృష్టి అంతా కెరీర్‌పైనే ఉందని స్పష్టం చేశారు. తాజాగా జేడీ చక్రవర్తి ఇచ్చిన ఈ స్పష్టతతో ఈ పెళ్లి పుకార్లకు పూర్తిగా తెరపడినట్లయింది.

# పారితోషికం తగ్గించిన బాలయ్యపై ఇండస్ట్రీ ప్రశంసలు



సినిమా రంగం అంటే గ్లామర్, భారీ బడ్జెట్లు, కోట్లలో పారితోషికాలు గుర్తుకొస్తాయి. ఒక సినిమా హిట్ అయితే చాలు.. హీరోల రెమ్యునరేషన్లు ఒక్కసారిగా ఆకాశాన్ని తాకుతాయి. సినిమా ఫలితం ఎలా ఉన్నా ముందే కుదిరిన అగ్రిమెంట్ ప్రకారం పూర్తి మొత్తాన్ని తీసుకోవడం ఈ రోజుల్లో సాధారణం. అయితే ఈ ట్రెండ్‌కు పూర్తి విరుద్ధంగా నిలుస్తూ, నిర్మాతల శ్రేయస్సు గురించి ఆలోచించే హీరోగా మరోసారి నందమూరి బాలకృష్ణ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉన్న బాలయ్య 'అఖండ' నుంచి మొదలైన విజయపరంపరతో వరుస హిట్లను అందుకున్నారు. దీంతో ఆయన డిమాండ్, మార్కెట్ రెండూ భారీగా పెరిగాయి. నిర్మాతలు ఆయన అడిగినంత పారితోషికం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న పరిస్థితి నెలకొంది. అయితే గతేడాది డిసెంబర్‌లో విడుదలైన 'అఖండ-2' విషయంలో మాత్రం లెక్కలు కొంత మారాయి. దాదాపు రూ.120-125 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించినప్పటికీ, భారీ ఖర్చుల కారణంగా నిర్మాతలకు ఆశించిన లాభాలు అందించలేకపోయింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని బాలయ్య తీసుకున్న నిర్ణయం ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. 'అఖండ-2' కోసం దాదాపు రూ.40 కోట్ల పారితోషికం తీసుకున్న ఆయన, ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రానికి తన రెమ్యునరేషన్‌ను గణనీయంగా తగ్గించుకున్నట్లు సమాచారం. దాదాపు రూ.10 కోట్ల వరకు తగ్గించుకుని రూ.30 కోట్లకే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. నిర్మాతపై భారం పడకూడదనే ఉద్దేశంతో తీసుకున్న ఈ నిర్ణయం అందరినీ ఆకట్టుకుంటోంది. సాధారణంగా హీరోలు సినిమా ఫలితంతో సంబంధం లేకుండా తమ పారితోషికాన్ని తీసుకుంటారు. కానీ బాలయ్య మాత్రం సినిమా ఫ్లాప్ అయితే నిర్మాత నష్టపోకూడదనే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్నారు. ఇదే కారణంగా ఆయనపై ట్రేడ్ వర్గాలు, సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ వార్త బయటకు రాగానే అభిమానులు 'మా బాలయ్య బంగారం' అంటూ సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే, గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో బాలయ్య పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించనున్నారని సమాచారం. ఇప్పటికే 'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ ఇచ్చిన ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో అంచనాలు భారీగా పెరిగాయి.

# సూర్యతోపాటు థియేటర్లలోకి విజయ్.. జననాయగన్ రిలీజ్ డేట్ ఫిక్సయినట్టేనా..?




కోలీవుడ్ స్టార్ యాక్టర్ దళపతి విజయ్ కాంపౌండ్‌నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ జన నాయగన్. కార్తీ (ఖాకీ) ఫేం హెచ్ వినోథ్ దర్శకత్వం వహిస్తున్న తెలుగులో ప్రజల నాయకుడు టైటిల్‌తో విడుదల కానుంది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం జనవరి 9నే ఈ మూవీ వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్‌గా విడుదల కావాల్సింది. కానీ సెన్సార్ బోర్డ్ సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేయకపోవడంతో విడుదల డైలమాలో పడిపోయింది.. సినిమాలో కొన్ని సన్నివేశాలు మతపరమైన బావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని.. ఆర్మీ దళాలను సమస్యాత్మక కోణంలో చూపించారని సీబీఎఫ్‌సీ సెన్సార్ సర్టిఫికెట్‌ను జారీ చేయలేదు. ఈ మూవీ రివైజింగ్ కమిటీ ముందు స్క్రీనింగ్ అయిన తర్వాత రిలీజ్‌పై క్లారిటీ వచ్చే అవకాశమున్నట్టు వార్తలు వచ్చాయి. తాజాగా ఈ మూవీ విడుదలపై నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడినట్టేనన్న వార్త ఒకటి నెట్టంట వైరల్ అవుతోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం జననాయగన్‌ను మే 14న రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. మే 8వ తేదీని కూడా పరిశీలిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. వీటిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదే రోజున సూర్య నటించిన కరుప్పు కూడా రాబోతుందని తెలిసిందే. మొత్తానికి ఇదే నిజమైతే ఓ వైపు సూర్య, మరోవైపు విజయ్.. ఇద్దరు స్టార్ల మధ్య పోటీ ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది. సెన్సార్ షిప్ సమస్యల కారణంగా పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియో జననాయగన్ ఓటీటీ డీల్‌ను రద్దు చేసుకుందంటూ వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి లైన్‌లో ఉండబోతున్న ఈ చిత్రానికి హెచ్ వినోథ్ దర్శకత్వం వహించాడు. పూజా హెగ్డే ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మమితా బైజు కీ రోల్ చేస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, ప్రకాష్ రాజ్, నరైన్, ప్రియమణి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన దువ్వాడ మాధురి..




వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తో ఉన్న అనుబంధం వల్ల రెండు తెలుగు రాష్ట్రాల్లో పాప్యులర్ అయిన మాధురి... ఇప్పుడు నటిగా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 'చీన్ టపాక్‌డుం డుం' అనే విభిన్నమైన టైటిల్‌తో వస్తున్న చిత్రం ద్వారా ఆమె టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు. ఈ చిత్రంలో ఆమె ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాలో మాధురి 'గైరమ్మత్త' అనే గంభీరమైన పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. తాజాగా విడుదలైన ఆమె పోస్టర్ చూస్తుంటే, సినిమాలో ఆమె పాత్ర చాలా వైవిధ్యంగా ఉండబోతోందని అర్థమవుతోంది. 'శుభం' సినిమా ఫేమ్ గవిరెడ్డి శ్రీనివాస్ హీరోగా నటిస్తుండగా, ఆయన సరసన బ్రిగిడా సాగా హీరోయిన్‌గా నటిస్తోంది. వైఎన్ లోహిత్ దర్శకత్వంలో 'విలేజ్ టాకీస్' బ్యానర్‌పై శ్రీను నాగులపల్లి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవానికి టాలీవుడ్ స్టార్స్ తరలివచ్చారు. స్టార్ హీరోయిన్ సమంత క్లాప్ కొట్టగా, గోపిచంద్ మలినేని, నందిని రెడ్డి, వశిష్ఠ వంటి ప్రముఖులు చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. నర్సీపట్నం పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని ఆగస్టు నెలలో విడుదల చేసేందుకు యూనిట్ ప్లాన్ చేస్తోంది.

# విక్రమ్ క్రేజ్‌ను క్యాష్ చేసుకున్న పోలీసులు.. రీక్రియేషన్ వీడియో వైరల్

కోలీవుడ్ స్టార్ యాక్టర్ విక్రమ్ ఇటీవల సరదాగా పోస్ట్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ క్లిప్‌కు 5 కోట్ల మందికిపైగా వీక్షించడంతోపాటు 6 కోట్ల లైక్స్‌ను సాధించి ఇండియావైడ్‌గా వైరల్ అయిన విషయం తెలిసిందే. అయితే ఈ వీడియో కేరళ పోలీసుల కంట పడింది. ఇంకేంటి విక్రమ్ పాపులారిటీని తమ నార్కోటిక్స్ డ్రగ్స్ కు వ్యతిరేకంగా చేపట్టిన ప్రచార కార్యక్రమానికి వినియోగించారు. ఈ వీడియోలో విక్రమ్ ఎక్స్‌ప్రెషన్స్ అనుగుణంగా అధికారుల మిమిక్రీని మిక్స్ చేసి '60 అయినా 16 అయినా పర్వాలేదు అనే ట్యాగ్‌లైన్‌తో ప్రతీ చోటా మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరుతూ మలయాళంలో ఒక మెసేజ్‌ను పోస్ట్ చేసి నయా వెర్షన్‌ను రీక్రియేట్ చేసి నెట్టింట పోస్ట్ చేశారు. ఓ వైపు వినోదంతోపాటు మరోవైపు అవగాహన కార్యక్రమాన్ని కల్పించాలనే ఆలోచన చేయడం పట్ల అభిమానులతోపాటు నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.. ఇటీవలే కాలంలో వచ్చిన ఉత్తమ వీడియో ఇదేనని అభివర్ణిస్తున్నారు. రీక్రియేషన్ అంటూ ట్రేడ్ ఎనలిస్ట్ రమేశ్ బాలా ట్వీట్ చేశారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి



మెదక్ (తెలంగాణ వాణి ప్రతినిధి) హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పంపిణీ చేశారు. పేద ఇంటి అడబిడ్డల కుటుంబాలకు అండగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు. హవెల్లి గన్పూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 65 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడబిడ్డ పుడితే భారంగా భావించకూడదనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా చేయూత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ సింధు రేణుక జిల్లా యూత్ అధ్యక్షుడు పరశురాం గౌడ్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్వేతా కిరణ్ గౌడ్ సాలిపేట సర్పంచ్ పోశెట్టి బూరుగుపల్లి సర్పంచ్ సాయిలు మాజీ ఎంపీటీసీ నోముల శ్రీకాంత్ మండల కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పెద్దపులి దోబూచులాట..

అదిలాబాద్, ఏప్రిల్ 27,: ఐదు నెలలుగా పెద్దపులి జనావాసాల వైపు తిరుగుతూ మరికొన్ని రోజులు అడవిబాట పడుతూ అటవీశాఖ అధికారులను ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు అయితే తాగిస్తోంది.. అటవీమార్గంలోకి వెళ్లినట్లే వెళ్లి హమ్మయ్య అంటూ ఊపిరి పీల్చుకుంటున్న గంటల వ్యవధిలోనే జనావాసాల మధ్య పాద ముద్రలతో కనిపిస్తూ అజడి రేపుతోంది.. దీంతో ఉరుకులు పరుగులు పెట్టి అప్రమత్తం చేస్తున్న అటవీశాఖ అధికారులు ప్రజల నుంచి మాత్రం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. వీరు కావాలనే దీనితో కాలక్షేపంచేస్తున్నారని కొంత మంది అంటుంటే అది జనావాసాల వద్ద సునాయాశంగా దొరికే ఆవులకోసం వస్తుందని మరికొందరు అంటున్నారు.. మొత్తం మీద గడచిన అయిదు నెలలుగా మాత్రం పెద్దపులి తీవ్ర అలజడి అయితే సృష్టిస్తోంది. పోలవరం జిల్లా నుంచి గోదావరి దాటి తూర్పుగోదావరి జిల్లాలోకి ప్రవేశించిన పెద్దపులి రాజానగరం నియోజకవర్గ పరిధిలోకి వచ్చే కోరుకొండ మండలంలోకి ప్రవేశించింది. అక్కడి నుంచి పాండవుల మెట్ట ప్రాంతంలో రెండురోజుల పాటు దాక్కున్న పెద్దపులి స్థానిక రైతులను తీవ్ర భయభ్రాంతులకు గురిచేసింది. పగటి పూట కొండప్రాంతంలో విశ్రాంతి తీసుకోవడం, రాత్రి వేళల్లో కొండ దిగి స్థానికంగా ఉండే పంటపొలాల్లోకి చొరబడి అక్కడ ఉన్న పిల్ల కాలువల్లో దాహం తీర్చుకోవడం చేస్తుందంటున్నారు. పులికి ఏర్పాటు చేసిన ట్రాకింగ్ రేడియో కాలర్ ద్వారా పులికదలికలను గుర్తిస్తున్న అటవీశాఖ అధికారులు తాజాగా మునగాల కొండపై ఉన్నట్లు గుర్తించారు. ఇదిలా ఉంటే మళ్లీ తాజాగా మళ్లీ పెద్దపులి పోలవరం జిల్లాలోకి ప్రవేశించిందని తెలుస్తోంది. దేవీపట్నం మండలం కొత్తవీధి, బూరుగుబంద గ్రామాల మధ్య ఉన్న కొండపైన పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు.గత ఏడాది డిసెంబర్ నెలలో ఏలూరు జిల్లా బుట్టాయగూడెం ఏజెన్సీ ప్రాంతంలో పెద్దపులి కదలికలను గుర్తించారు అటవీశాఖ అధికారులు.. ఏలూరుజిల్లాలో మూడు వారాలపాటు తీవ్ర అలజడి రేపిన పెద్దపులి పోలవరం జిల్లాలోకి ప్రవేశించింది. ఆతరువాత తూర్పుగోదావరి జిల్లాలోకి ప్రవేశించిన పెద్దపులి రాజమండ్రి రూరల్ ప్రాంతంలో తీవ్రఅలజడే రేపింది.వరుసగా రైతుల పొలాల్లోకి చొరబడి పశువులపై దాడిచేసి చంపేసిన పెద్దపులి అక్కడి నుంచి అప్పటి అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో ఉండే మండపేట నియోజకవర్గం రాయవరం మండలం కూర్మాపురం ప్రాంతంలో ఫిబ్రవరి 6వ తేదీన రాత్రి 7 గంటల ప్రాంతంలో ఎట్టకేలకు అటవీశాఖ అధికారులకు పట్టుబడింది.ఆ తరువాత విశాఖపట్నం పెద్దపులలు సంరక్షణ కేంద్రానికి తరలించి అక్కడ చికిత్స అందించిన అధికారులు ఫిబ్రవరి 14న పాపికొండల నేషనల్ పార్క్ పరిధిలోని అడవిలో వదిలిపెట్టారు. వదిలినప్పటి డ్రోన్ వీడియోలను కూడా ఫారెస్ట్ అధికారులు విడుదల చేశారు. అయితే కేవలం వారం రోజుల వ్యవధిలోనే అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోకి ప్రవేశించిన పెద్దపులి అక్కడి నుంచి పోలవరం జిల్లా దేవీపట్నంపరిసర ప్రాంతాల్లోసంచరించిఆవులను చంపింది. అక్కడి నుంచి తూర్పుగోదావరి జిల్లాలోని మల్లవరం ప్రాంతంలో అలజడి రేపింది. అక్కడి నుంచి ఏలేరు రిజర్వాయరు వద్ద గోదావరిని ఈదుకుని కాకినాడ జిల్లాలోకి ప్రవేశించింది. జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లోని అటవీప్రాంతానికి ఆనుకునిఉన్న జనావాసాల వైపు వచ్చి తీవ్ర భయ భ్రాంతులను సృష్టించింది. మళ్లీ పోలవరం



జిల్లా వైపుగా వెళ్లి అడవిబాట పట్టింది.. తాజాగా పోలవరం జిల్లా నుంచి తూర్పుగోదావరి జిల్లాలోకి, అక్కడి నుంచి మళ్లీ పోలవరం జిల్లా పరిధిలోని దేవీపట్నం వైపుగా వెళ్లినట్లు దానికి అమర్చిన శాటిలైట్ రేడియో కాలర్ ద్వారా గుర్తించారు అధికారులు. పెద్దపులిని పట్టుకునేందుకు పూణే నుంచి వచ్చిన ప్రత్యేక బృందాలు తీవ్రంగా కృషిచేస్తున్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలోని అటవీశాఖకు చెందిన హనుమాన్ బృందాలు, అటవీశాఖ సిబ్బంది నిరంతరం పెద్దపులిని బంధించేందుకు ప్రయత్నిస్తున్నారంటున్నారు. అయితే ట్రాంక్‌లైజింగ్ రెస్క్యూ టీమ్ పూణే నుంచి వచ్చినా పెద్దపులిని మాటు వేసి దానిని ట్రాంక్‌లైజ్ చేయాలని చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. మొత్తం మీద చిక్కక, దొరకక పెద్దపులి ముప్పు తిప్పలు పెడుతుండగా ప్రజలు, రైతులు మాత్రం అటవీశాఖ అధికారులపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### 30 సంవత్సరాల తర్వాత రాం సాగర్ గ్రామానికి..

# జనగామ డిపో బస్ సర్వీస్ రాక





కొమురవెల్లి (తెలంగాణ వాణి) సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని రాం సాగర్ గ్రామానికి 30 సంవత్సరాల తర్వాత జనగామ డిపో వారి సేవలు అందించినందుకు రాంసాగర్ గ్రామా ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన బస్ సర్వీసును విజయవంతం చేశారు. అనంతరం జనగామ డిపో అధికారులకు రాంసాగర్ గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. రాంసాగర్ గ్రామ సర్పంచ్ అక్కేనపల్లి రాజ్యాలక్ష్మి మల్లారెడ్డి మరియు ఉప సర్పంచ్ ఏసి రెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన ఈ నూతన బస్ సర్వీసును ప్రారంభించడం జరిగింది. ముందుగా జనగామ డిపో బస్ సర్వీస్ కు నీటితో అభిషేకం చేసి పసుపు కుంకుమతో అగరత్తులతో ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళా హారతి ఇచ్చి కొబ్బరికాయలు సమర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ డ్రైవర్ కు కండక్టర్ కు శాలువాతో సత్కరించారు. రాంసాగర్ గ్రామ ప్రజలు జనగామ డిపో బస్ రావడంతో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. ఈ నూతన బస్ మధ్యాహ్నం జనగామ డిపో రెండు గంటలకు బయలుదేరి బచ్చన్నపేట చేర్యాల కడవేర్గు రాంసాగర్ కొమురవెల్లి దేవాలయం కొమురవెల్లి విలేజ్ కొమురవెల్లి కమాన్ నుండి ప్రజ్ఞాపూర్ మీదుగా సికింద్రాబాద్ కు చేరుకుంటుంది. తిరిగి జేబీఎస్ నుండి సాయంత్రం 6 గంటలకు బయలుదేరి తుర్కపల్లి ఒంటిమామిడి గౌరారం ప్రజ్ఞాపూర్ కుకునూరు పల్లి కొమురవెల్లి కమాన్ కొమురవెల్లి విలేజ్ కొమురవెల్లి దేవాలయం రాంసాగర్ కడవేర్గు చేర్యాల నైట్ హాల్ చేస్తుంది. తిరిగి మరుసటి రోజు ఉదయం 5 గంటలకు చేర్యాల నుండి బయలుదేరి కడవేర్గు రాం సాగర్ కొమురవెల్లి దేవాలయం కొమురవెల్లి విలేజ్ కొమురవెల్లి కమాన్ నుండి కుకునూరుపల్లి ప్రజ్ఞాపూర్ గౌరారం తుర్కపల్లి వంటిమామిడి శామీర్పేట్ జేబీఎస్ కు ఉదరం 7:30 వరకు చేరుకుంటుంది. తిరిగి జేబీఎస్ నుండి బయలుదేరి రీశాల బజార్, లోతుకుంట, హకీంపేట్, షామీర్పేట్, ఒంటిమామిడి, తుర్కపల్లి, గౌరారం, ప్రజ్ఞాపూర్, కుకునూరు పల్లి, కొమురవెల్లి కమాన్, కొమురవెల్లి విలేజ్. కొమురవెల్లి దేవాలయం, రాంసాగర్ కడవేర్గు చేర్యాల నుండి బచ్చన్నపేట జనగామ ఉదయం 11 గంటల వరకు చేరుకుంటుంది. ఈ చదవకాశాన్ని చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు ప్రయాణికులు బంధువులు స్నేహితులు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని జనగామ డిపో అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు సహకరించాలని రాం సాగర్ గ్రామ ప్రజలు కోరారు.ఈ కార్యక్రమంలో రాం సాగర్ గ్రామ సర్పంచ్ అక్కేనపల్లి రాజ్యాలక్ష్మి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ ఏసి రెడ్డి మల్లారెడ్డి, వార్డు సభ్యులు, గంగుల ఐలయ్య, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ నూతన బస్ సర్వీస్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

### జిల్లా కలెక్టర్ అంకిత్
### ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు




భద్రాద్రి బ్యూరో (తెలంగాణ వాణి) జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు, సరఫరా పరిస్థితులపై జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం సంబంధిత శాఖల అధికారులు, రీజినల్ మేనేజర్లు, ఏరియా మేనేజర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంధన సరఫరా వ్యవస్థలో ప్రస్తుత పరిస్థితిని సమీక్షించి, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా విషయంలో ఎటువంటి సమస్యలు లేవని స్పష్టం చేశారు. అయితే కొన్ని ప్రాంతాల్లో రిటైల్ స్థాయిలో అపోహల కారణంగా అనవసర గందరగోళం ఏర్పడుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, ముందస్తు కొనుగోళ్లు చేయకుండా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో వరి కోత యంత్రాలు, రవాణా లారీలు, వ్యవసాయ యంత్రాలకు ఇంధన సరఫరాలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పెట్రోల్ బంక్‌పై క్షేత్రస్థాయి పర్యవేక్షణ పెంచాలని, తాహసిల్దారులు బంకుల రికార్డులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఇండెంట్ బుకింగ్ విధానాన్ని ముందుగానే సమర్థవంతంగా అమలు చేయాలని, అవసరమైన చోట ముందస్తు బుకింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి అధిక మొత్తంలో డీజిల్ కొనుగోలు జరిగే అవకాశం ఉన్నందున అటువంటి కార్యకలాపాలు పునరావృతం కాకుండా పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ వంటి వేదికల ద్వారా జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందని తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఇటువంటి ప్రచారాల వల్ల ప్రజల్లో భయాందోళనలు ఏర్పడి అనవసరంగా ముందస్తు కొనుగోళ్లు జరుగుతున్నాయని, జిల్లాలో ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు. రిటైల్ అవుట్‌లెట్ల వద్ద నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, పౌరసరఫరాల శాఖతో పాటు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వ్యవసాయ, పారిశ్రామిక అవసరాల పేరుతో అధిక మొత్తంలో డీజిల్ నిల్వచేసి బ్లాక్ మార్కెటింగ్ లేదా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల స్టాక్ వివరాలను వెంటనే సమగ్ర నివేదిక రూపంలో సమర్పించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ ను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా జరిగే పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లు మరియు రవాణాను అరికట్టవచ్చని తెలిపారు. రిటైల్ అవుట్‌లెట్లపై పౌరసరఫరాల శాఖతో కలిసి నిరంతర పర్యవేక్షణ అవసరమని అన్నారు . బ్లాక్ మార్కెట్ లేదా అక్రమ రవాణాలో పాల్గొనేవారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

### శ్రీ చైతన్య కాలేజీలో భారీ దొంగతనానికి పాల్పడ్డ

# బొద్దుల యుగేందర్ అరెస్ట్: సీపీ గౌస్ ఆలం

**రూ.5 లక్షల నగదు,10 గ్రాముల బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్న కరీంనగర్ టూ టౌన్ పోలీసులు**




కరీంనగర్:ఏప్రిల్ 26 (తెలంగాణ వాణి) జల్సాలకు అలవాటు పడి,కష్టం లేకుండా డబ్బు సంపాదించాలనే దుర్బుద్ధితో వరుస దొంగత నాలకు పాల్పడుతున్న ఒక పాత నేరస్తుడిని కరీంనగర్ టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు.నిందితుడి వద్ద నుండి దొంగిలించిన రూ.5 లక్షల నగదు మరియు సుమారు 10 గ్రాముల బంగారు గొలుసును పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు.

కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె.సృజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దుర్శెడ్ గ్రామానికి చెందిన బొద్దుల యుగేందర్ (32) అనే వ్యక్తి గతంలోనూ పలు దొంగతనాల కేసుల్లో నిందితుడిగా ఉండి, పీడీ యాక్ట్ (PD Act) కింద జైలు శిక్ష అనుభవించాడు. జైలు నుండి వచ్చిన తర్వాత కూడా తన ప్రవర్తన మారని యుగేందర్,ఈ నెల 26వ తేదీ తెల్లవారు జామున మంకమ్మ తోటలోని శ్రీ చైతన్య కాలేజీ ఆఫీసు తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించాడు. బీరువాలో దాచి ఉంచిన రూ. 5 లక్షల నగదును, ఒక బంగారు చైన్ను దొంగిలించి తన ఇంటి వెనుక ఉన్న కట్టెల కుప్పలో దాచిపెట్టాడు.నమ్మ దగిన సమాచారం మేరకు ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి నేతృ త్వంలోని బృందం నిందితుడి ని దుర్శెడ్ లోని అతని నివా సం వద్ద అదుపులోకి తీసుకు న్నారు.

స్వాధీనం చేసుకున్న ఆస్తి: నిందితుడు చూపిన గుర్తింపు మేరకు పంచుల సమక్షంలో కింది సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నగదు:రూ. 5,00,000/-(ఐదు లక్షల రూపాయలు) బంగారం:10 గ్రాముల బంగారు చైన్. పోలీసుల హెచ్చరిక:నిందితుడు గతంలోనే చింత కుంట ఆంజనేయస్వామి గుడిలో హుండీ దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో అంగీకరించాడు.నేర ప్రవృత్తి గల వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంటుందని,దొంగ తనాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. సకాలంలో నిందితుడిని పట్టుకుని సొత్తును రికవరీ చేసిన పోలీసు బృందాన్ని కరీంనగర్ సీపీ గౌస్ ఆలం అభినందిం చారు.

### పార్క్‌లో చెట్లు తొలగింపు..

# జీహెచ్ఎంసీ నిర్లక్ష్యమా?

- బీహెచ్ఈఎల్ మాక్ సొసైటీలో ఘటనపై అధికారులపై విమర్శలు
- వృక్షాల తొలగింపుతో పార్క్ రూపురేఖలు మార్పు
- రోజులు గడిచినా జీహెచ్ఎంసీ నుంచి స్పందన లేదు
- అనుమతులు లేకుండానే చర్యలపై ఆరోపణలు
- చెట్ల ఆనవాళ్లు కనిపించక మరిన్ని సందేహాలు






పటాన్ చెరు, ఏప్రిల్ 27, (తెలంగాణ వాణి రిపోర్టర్):భారతి నగర్ డివిజన్ పరిధిలోని బీహెచ్ఈఎల్ మాక్ సొసైటీ పార్క్‌లో జరిగిన వృక్షాల తొలగింపు ఘటనపై జీహెచ్ఎంసీ అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏండ్లుగా పెరిగిన చెట్లను ఒక్కసారిగా తొలగించడంతో పార్క్‌లోని పచ్చదనం దెబ్బతింది. స్థానికుల వాదన ప్రకారం, ఈ చర్యలకు అవసరమైన అనుమతులు ఉన్నాయా అన్నది స్పష్టంగా తెలియడం లేదు. ఇంత పెద్ద స్థాయిలో చెట్ల తొలగింపు జరగడం అధికారుల పర్యవేక్షణ లోపాన్ని సూచిస్తోందని వారు అంటున్నారు. ఈ సంఘటన జరిగి వారం రోజులు గడిచినా జీహెచ్ఎంసీ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది.

అక్రమంగా జరిగితే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా తొలగించిన చెట్ల ఆనవాళ్లు కూడా అక్కడ కనిపించకపోవడం మరో వివాదాస్పద అంశంగా మారింది. వాటిని ఎక్కడికి తరలించారు? ఎవరి ఆధీనంలోకి వెళ్లాయి? అన్న ప్రశ్నలు ఇంకా అనుత్తరంగానే ఉన్నాయి. పబ్లిక్ ప్రదేశాల్లో వృక్షాల సంరక్షణకు బాధ్యత వహించాల్సిన జీహెచ్ఎంసీ ఈ విషయంలో మౌనం పాటించడం స్థానికుల్లో అసంతృప్తిని పెంచుతోంది.ఈ నేపథ్యంలో వెంటనే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. పార్క్‌లను కాపాడాల్సిన అధికారులు స్పందించక పోతే... ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి?" అంటూ వారు ప్రశ్నిస్తున్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar
MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com